# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 27 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 54 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:54 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## ఢిల్లీ లిక్కర్‌కేసులో మరో కీలక పరిణామం

**కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ**



న్యూఢిల్లీ,జూన్26: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో మనీల్యాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి , ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ మిగతా 2లో..

## ఘనంగా ఆషాఢబోనాల ఉత్సవాల నిర్వహణ


**రూ.20 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**



హైదరాబాద్,జూన్26: తెలంగాణలో ఆషాఢ బోనాల ఉత్సవాలనుల ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇందుకోసం మిగతా 2లో..

## లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా ఎన్నిక

- మూజువాణి ఓటుతో రెండోసారి బాధ్యతలు
- అభినందించిన ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్
- ఎమర్జెన్సీ ఓ చీకటి అధ్యాయం
- సభలో ప్రస్తావించిన స్పీకర్ ఓం బిర్లా



**విపక్షాల తీవ్ర అభ్యంతరం మధ్య సభలో మౌనం పాటింపు**

న్యూఢిల్లీ,జూన్26: లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓంబిర్లా గెలుపొందారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజువాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరఫున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు, ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరఫున కె.సురేశ్ పేరును శివసేన (యుబిటి) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానం చేశారు. దీన్ని పలువురు మిగతా 2లో..



# రోడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

**అలా చేయలేనప్పుడు టోల్ వసూలు చేయరాదు**

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- ఆరు లైన్లుగా విజయవాడ రోడ్డు
- రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయండి
- కేంద్రమంత్రి గడ్కరీతో సిఎం రేవంత్ భేటీ
- మంత్రులతో కలసి పలు అంశాలపై చర్చ
- రోడ్ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్
- అనేక ప్రాజెక్టులను క్లీయర్ చేయాలని వినతి

న్యూఢిల్లీ,జూన్26: టోల్ ఛార్జీల వసూలు గురించి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్లు సరిగా నిర్వహించలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు సూచించారు. గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ఎ÷–లాజాల వద్ద రద్దీ.. ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మీరు మంచి సేవలు అందించలేనప్పుడు టోల్ ఛార్జీ వసూలు చేయొద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించరు. చాలామంది ఇప్పటికే సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. కాబట్టి మంచి రోడ్లు అందివ్వలేనప్పుడు టోల్ వసూలు చేయకూడదు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్లపై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయకులుగా మేం ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది' అని గడ్కరీ అన్నారు. టోల్ ప్లాజాల వద్ద ఆలస్యం కాకుండా చూడాలని నేషనల్ హైవే ఫీల్డ్ ఆఫీసర్లకు సూచించారు. శాటిలైట్ ఆధారిత టోల్ ఛార్జీల వసూలు విధానాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించనున్నట్లు గడ్కరీ తెలిపారు. తొలి దశలో 5 వేల కిలోమీటర్ల రహదారులపై ఈ టోల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తొలుత కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అనుమతిస్తారు. టోల్ మిగతా స్టేట్ రౌండప్ లో

## వేలకోట్లు నీటిపాలు చేశారు

- మేడిగడ్డ సరికాదని చెప్పినా వినలేదు
- డిజైన్‌కు అనుగుణంగా సాగని నిర్మాణం
- తెలంగాణ జనసమితినేత కోదండరామ్ వెల్లడి



హైదరాబాద్,జూన్26: మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం మంచిది కాదని చెప్పినా గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రీ ఇంజినీరింగ్‌కు ముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారు. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు సరికాదని చెప్పినా భారాస ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమైంది. ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని క్యాట్ చెప్పింది. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరో రకంగా చేయడంతో మిగతా 2లో..

## తొందరపడి పార్టీ మారకండి

**ఇకముందు మనకంతా మంచే జరుగుతుది: కేసీఆర్**

హైదరాబాద్,జూన్26: 'తొందరపడకండి.. పార్టీ మారుతున్న నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలి' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలకు హితబోధ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరడంతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. మిగతా 2లో..



## ప్రజ్వల్ రేవణ్ణకు చుక్కెదురు

**బెయిల్ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు**

బెంగళూరు,జూన్26: లైంగిక దాడుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ, జేడీ(ఎస్) బహిష్కృత నేత ప్రజ్వల్ రేవణ్ణకు చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన బెయిల్ అభ్యర్థనను ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక ప్రజా ప్రాతినిధ్య కోర్టు బుధవారంనాడు తోసిపుచ్చింది. హోలెనరసిపుర పోలీస్ మిగతా 2లో..

## ఢిల్లీలో తెలంగాణ ప్రతినిధిగా జితేందర్ రెడ్డి

**బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎంపి**




న్యూఢిల్లీ,జూన్26: ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా జితేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి వారధిగా ఉంటానన్నారు. విభజన చట్టంలో పెట్టిన అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చి దిద్దేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. కృష్ణా నుంచి రావాల్సిన నీటి వాటా కూడా రాలేదన్నారు. సాగునీరు, త్రాగు నీరు సాధించడం కోసం రాజీలేని పోరాటం చేస్తానని చెప్పారు. బీబీనగర్ ఎయిమ్స్ విషయంలో కూడా కేంద్రం చాలా అంశాలను పెండింగ్ లో పెట్టిందని తెలిపారు. కేంద్రంలోని అన్ని మంత్రిత్వ శాఖలపై ఒత్తిడి తెస్తాం.. ఎన్నో పెండింగ్ సమస్యలు ఉన్నాయన్నారు. ఏపీ భవన్ విషయంలో మిగతా 12లో..

## జిహెచ్‌ఎంసిలో కంటోన్మెంట్ విలీనం

**కేంద్రానికి తెలియచేసిన సిఎస్ శాంతికుమారి**

హైదరాబాద్,జూన్26: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్‌కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)లో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కేంద్ర మిగతా 2లో..




## గురుకులాల్లో భర్తీలు చేపట్టండి

**గాంధీభవన్ ముట్టడించిన అభ్యర్థులు**

**మద్దతు ప్రకటించిన ఎమ్మెల్యే హరీష్ రావు**

హైదరాబాద్,జూన్26: గురుకులాల్లో ఉద్యోగాల భర్తీ డిసెండింగ్ ఆర్డర్‌లో చేపట్టాలని గురుకుల అభ్యర్థులు బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి నివాసంతో పాటు పెద్దమ్మ గుడి వద్ద భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేసారు. అక్కడ్నుంచి నాంపల్లిలోని గాంధీ భవన్‌కు చేరుకున్నారు. డిసెండింగ్ ఆర్డర్‌లో ఉద్యోగాల భర్తీ చేపట్టి, తమకు న్యాయం చేయాలని గాంధీభవన్ గేటు వద్ద నిరసనకు దిగారు. వి వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గాంధీ భవన్‌ను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తున్న గురుకుల అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. గురుకుల అభ్యర్థుల నిరసనకు ఎమ్మెల్యే హరీష్ రావు మద్దతు మిగతా 2లో..

## ఫిరాయింపుల చట్టం అపహాస్యం

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి**



హైదరాబాద్,జూన్26: పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇవాళ సిగ్గు లేకుండా ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని,సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కండువాలు కప్పుతున్నాడని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై తెలంగాణ భవన్‌లో జగదీశ్ రెడ్డి మీడియాతో మిగతా 2లో..

## ట్రిపుల్ ఆర్‌కు సాగుభూములు ఇవ్వం

**మా భూములు మినహాయించి నిర్మించుకోండి**

**గజ్వేల్‌లో భూ నిర్వాసితుల ధర్నా**



సిద్దిపేట,జూన్26: హైదరాబాద్ చుట్టూ నిర్మించతలపెట్టిన ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణంతో సాగుచేసే వ్యవసాయ భూములను కోల్పోవాల్సి వస్తున్నదని, సాగుకు అనుకూలంగా లేని భూముల్లో నుంచి ట్రిపుల్ ఆర్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఆర్‌ఆర్‌ఆర్ భూనిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధితులు ర్యాలీ తీశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం మిగతా 12లో..

## ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో వసతిగృహాల నిర్మాణం

**జూడాలకు ఇచ్చిన హామీల మేరకు జివోల విడుదల**

హైదరాబాద్,జూన్26: జూనియర్ డాక్టర్లకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం రెండు జీవోలను జారీ చేసింది. ఉస్మానియా,గాంధీ ఆసుపత్రుల జూడాల వసతిగృహాల నిర్మాణానికి జీవో విడుదల చేసింది. కాకతీయ వైద్య కళాశాలలో మిగతా 12లో..

# ఢిల్లీకి చేరిన జీవన్‌రెడ్డి వ్యవహారం

**అదిష్టానం పిలుపుతో హస్తినకు వెళ్లిన తాటిపర్తి**



హైదరాబాద్,జూన్26: కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఆ పార్టీ నేతల బుజ్జగింపులు కొనసాగుతు న్నాయి. ఇప్పటికే మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు ఆయనతో మాట్లాడారు. తాజాగా దిల్లీకి రావాలని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ నుంచి పిలుపు వచ్చింది. ఈ విషయంపై ఆమె జీవన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయన దిల్లీ బయలుదేరారు. ఇటీవల భారాస ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరడంతో జీవన్‌రెడ్డి మనస్తాపానికి గురయ్యారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని, కాంగ్రెస్ పార్టీలో మాత్రం కొనసాగుతానని ప్రకటించారు. మరోవైపు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇప్పటికే దిల్లీ చేరుకున్నారు. ఈ క్రమంలో రాజీనామాకు సిద్ధమైన కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఢిల్లీ అధిష్టానం మిగతా 2లో..

# సంపాదకీయం

## స్పీకర్‌పై సమవర్తిలా ప్రవర్తించాలి !

లోక్‌సభ అంటే దేశ ప్రజలందరిని ప్రతిబించే సభ. ఇది ఏ ఒక్కరిదో కాదు. అధికార పక్షమైనా, విపక్షమైనా అంతా ప్రజల ప్రతినిధులుగా ఎన్నుకోబడి వచ్చినవారే. విపక్షంలో ఉన్న వారైనా తమ నియోజకవర్గ ప్రజలకు ప్రాతినిధ్యం వహించేవారుగా గుర్తించాలి. విపక్షం అంటే గంజిలో ఈగలాగా తీసేసే సంస్కృతి పోవాలి. విపక్షానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి, వారు లేవనెత్తే సమస్యలపై చర్చ చేయాలి. ఇలా ఏ ఒక్క సభ్యుడినైనా తిరస్కారానికి గురి చేయకుండా గౌరవించడం ద్వారా పార్లమెంట్ ఔన్నత్యాన్ని పెంపొందిం చాలి. పార్లమెంట్ అంటే ప్రజల సమస్యలపై చర్చకు వేదిక కావాలి. పరిష్కారానికి దారి చూపాలి. సత్వర నిర్ణయాలు తీసుకోవాలి. తద్వారా ప్రజలకు బాసటగా నిలవాలి. అప్పుడే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మిక కుదురుతుంది. ఈ క్రమంలో స్పీకర్ పదవి అన్నది చాల ఉదాత్తమైన పాత్ర పోషించేది. దేశప్రజల సమస్యలను ప్రస్తావించేలా, దానిపై సమగ్రంగా చర్చ జరిగేలా, అలాగే సంప్రదాయాలను పాటించేలా చూడాలి. ఇప్పుడు విపక్ష సభ్యుల సంఖ్య పెరిగినందున గతంలో లాగా బుల్‌డోజ్ వ్యవహారం కుదరదు. అధికార పక్షానికి కొంత తక్కువగా వారికి చేరువలోనే విపక్షం కూడా బలంగానే ఉంది. అందువల్ల సమస్యలను లేవనెత్తినప్పుడు, వాటిపై చర్చ జరిగేలా చూసి, ప్రభుత్వం సంతృప్తికర సమాధానం ఇచ్చేలా చేయడంలో స్పీకర్ కీలక భూమిక పోషించాల్సి ఉ ంటుంది. ఇది ఇరుపార్టీల మధ్య పోటీ కాదు కనుక చర్చలు చేయడంలో స్పీకర్ ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. దేశ ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు విపక్షం ఎప్పుడు సిద్దంగా ఉంటుంది. అవసరమైతే నిలదీస్తుంది. ఈ క్రమంలో స్పీకర్ ధర్మపక్షపాతిగా నిలవాలి. గురుతర బాధ్యతను నిర్వర్తించాలి. దేశంలో లోక్‌సభ స్పీకర్ అనేది ఒక కీలక పదవి. దీని కోసం ప్రతి ఐదేళ్లకోసారి అధికారం, ప్రతిపక్ష నేతల మధ్య పోటీ జరుగుతూనే ఉంటుంది. ఈ క్రమంలోనే స్పీకర్ పదవి కోసం జరిగిన ఎన్నికలో తిరిగి ఓం బిర్లా ఎన్నికయ్యారు. అధికార పక్షానికి చెందిన ఓం బిర్లా కోట నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రతిసారీ ఏకగ్రీవంగా ఎంపిక చేయాలనే లక్ష్యంతో సాగిన పార్లమెంట్ ఇప్పుడు మాత్రం పోటీ ద్వారా స్పీకర్‌ను ఎన్నుకుంది. డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా, బీజేపీ స్పందించలేదు. దీంతో ఆగ్రహించిన ప్రతిపక్షాలు స్పీకర్ పదవి కోసం తమ అభ్యర్థిని నిలబెడుతున్నట్లు ప్రకటించాయి. ఈ క్రమంలో ప్రొటెం స్పీకర్ సభలో ఓటింగ్ నిర్వహించారు. ఎన్డీయేమరోసారి ఓం బిర్లాను అభ్యర్థిగా నిలబెట్టగా, విపక్షాలు కే సురేష్‌ను బరిలోకి దింపాయి. దేశచరిత్రలో స్పీకర్ ఎన్నిక జరగడం ఇది మూడోసారి. లోక్‌సభలోని 542 సీట్లలో, ఎన్‌డిఎకు 293 సీట్లు ఉన్నాయి. విపక్షాలకు సంఖ్యా బలం లేదు. కాబట్టి డిప్యూటీ స్పీకర్ పదవి కూడా ఎన్డీయేకే దక్కే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో ఓం బిర్లా స్పీకర్‌గా మూజువాణి ఓటుతో నెగ్గారు. బిర్లా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైన తొలి బీజేపీ నేతగా చరిత్రకెక్కారు. ఇంతకు ముందు కాంగ్రెస్‌కు చెందిన బలరాం జాఖర్ రెండుసార్లు స్పీకర్‌గా ఉన్నారు. లోక్‌సభలో మొత్తం ఎంపీల సంఖ్య 543. బీజేపీకి 240 మంది ఎంపీలు ఉన్నారు. కాగా ఎన్డీయేకు మొత్తం 293 మంది ఎంపీలు కలరు. టీడీపీ నుంచి 16 మంది, జేడీయూ నుంచి 12 మంది ఎంపీలు ఉన్నారు. ఇండియా కూటమికి 235 మంది ఎంపీలు ఉండగా, వారిలో కాంగ్రెస్‌కు 98 మంది, ఇతరులకు 14 మంది ఉన్నారు. లోక్‌సభలో టీఎంసీకి 29 మంది ఎంపీలు ఉన్నారు. వీరంతా ఆయా ప్రాంతాల ప్రజలకు ప్రతినిధులుగా లోక్‌సభలో అడుగు పెట్టారు. ఈ క్రమంలో అనేక సమస్యలు ఇప్పుడు దేశం ముందున్నాయి. సాధారణంగా విపక్షమే ఈ సమస్యలను ప్రస్తావిస్తుంది.

దేశం స్వాతంత్ర్యం సాధించుకుని గర్వంగా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో, కష్టాలు,నష్టాలు భరించి, ఆకలి బాధలను మరచి ప్రజలు దేశం పట్ల తమకున్న భక్తిని చాటు తున్నారు. ఇదే సమయంలో పాలకులు తమ విధానాల్లో, ఆలోచనల్లో మార్పులతో ముందుకు సాగాలి. పటిష్ట భారత నిర్మాణానికి కంకణబద్దులు కావాలి. రాజకీయాలను పక్కన పెట్టి సానుకూలంగా ఆలోచన చేసి ముందుకు సాగాల్సిన సమయమిది. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ 75 ఏళ్ల తరవాత కూడా ఇంకా దారిద్యం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. విద్యా,వైద్యరంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. పేపర్ లీకేజీల్లాంటివి జరగడం విద్యార్థుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి వాటిపై చర్చించి, అక్రమాలను అరికట్టేందుకు పూనుకోవాలి. ఆహార ధాన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటు న్నామో ఆలోచన చేయాలి. వివిధ రంగాలపై అది చూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రం ప్రభుత్వం ప్రజల కోణంలో ఆలోచించాలి. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఉ ల్లిపాయలు,కూరగాయల ధరలు దిగిరావడం లేదు. నిత్యవసరాలు అందనంతగా దూసుకు పోతున్నాయి. వంటనూనెలు భగ్గుమంటున్నాయి. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని పాలకులు గుర్తించడం లేదు. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం తాజా ఎన్నికల్లో సైతం చూసాం. ఈ డబ్బుకు లెక్క ఉందో లేదో చెప్పాలి. ఇలా రాజకీయ పార్టీలకు అధికార యావే తప్ప ప్రజలు,దేశ సంక్షేమం కనబడడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్ల ప్రాయంగా ఖర్చవుతోంది. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విలాసాలకు ఖర్చు చేసుకుంటున్నారు. వ్యవసాయరంగం కుంగి కృశించి పోతోంది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు. విద్య మిధ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరిం చడంలో తగిన శ్రద్ధ చూపడం లేదు. ఈదశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో వందేళ్లయినా మన భారత్ రాత మారదు. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ఇవన్నీ కూడా పార్లమెంట్ వేదికగా చర్చ జరగాలి. విపక్షాలు అమీతుమీ అన్న తీరును పక్కన పెట్టి సమస్యలపై సావధానంగా చర్చించేలా చూసుకోవాలి. విపక్షానికే ఎక్కువ బాధ్యత ఉంటుందని గుర్తించి మసలుకోవాలి. స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లా ఇలాంటి సమస్యలపై చర్చకు ఆస్కారం కల్పించాలి. అప్పుడే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బలోపేతం కాగలదు.

## గురుకులాల్లో భర్తీలు చేపట్టండి

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. అభ్యర్థుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని మాజీ మంత్రి గుర్తు చేశారు. రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని మాజీ మంత్రి గుర్తు చేశారు. గురుకులాల్లో టీచర్ల కొరత లేకుండా చేసి, విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో 9210 టీచర్ పోస్టుల భర్తీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నిరుద్యోగులకు నష్టం జరగకుండా ఉండాలని, ఒక్క పోస్ట్ కూడా మిగిలిపోవద్దనే లక్ష్యంతో ఉన్నత హోదా పోస్టుల నుండి ప్రారంభించి కింది స్థాయి పోస్టుల వరకు ఫలితాలు వెల్లడించి భర్తీ చేయాలని నిర్ణయించింది. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ఒకే అభ్యర్థికి ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం జరిగింది. దీనివల్ల దాదాపు 2500 పైగా టీచర్ పోస్టులు మిగిలిపోయి, అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పోస్టులు బ్యాక్‌లాగ్ అవ్వకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పోస్టులు భర్తీ చేసి, అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఢిల్లీకి చేరిన జీవన్‌రెడ్డి వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

నుంచి పిలుపు రాగా, విప్ అడ్లూరి లక్ష్మణ్ తో కలసి ఢిల్లీ వెళ్లారు. అధ్యక్షుడు ఖర్గేతో పాటు కేసి వేణుగోపాల్ ను కలవనున్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి,ఉ త్తమ్,కోమటి రెడ్డి, సీతక్క, పొంగులేటి ఢిల్లీలోనే ఉన్నారు. తనకు కనీస సమాచారం లేకుండా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్‌లోకి తీసుకోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రెండు రోజులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారు. దీంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమయ్యారు. అయితే జగిత్యాలలో ఉ న్న జీవన్ రెడ్డిని మంత్రి శ్రీధర్ బాబు, విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కలిసి బుజ్జగించారు. అయినా వెనక్కి తగ్గని జీవన్ రెడ్డి జూన్ 25న హైదరాబాద్ వచ్చారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి, ఆ లేఖను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇదే విషయాన్ని చైర్మన్ కు ఫోన్ ద్వారా జీవన్ రెడ్డి సమాచారం ఇచ్చారు. కానీ చైర్మన్ నల్గొండ జిల్లా టూర్ లో ఉండడంతో జూన్ 26 రాజీనామా లేఖ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ కాంగ్రెస్ అధిష్టానం నుంచి ఫోన్ రావడంతో జీవన్ రెడ్డి, విప్ అడ్లూరితో కలిసి ఢిల్లీ వెళ్లారు. జగిత్యాల ఇష్యూతో కాంగ్రెస్ హైకమాండ్ అలర్ట్ అయింది. ఇక నుంచి చేరికల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పీసీసీ నాయకత్వాన్ని ఢిల్లీ పెద్దలు ఆదేశించారు. చేరికలతో పార్టీకి బలం పెరగాలి తప్ప, కొత్త సమస్యలు రావద్దని రాష్ట్ర నేతలకు సూచించారు. జీవన్ రెడ్డిని బుజ్జగించి సమస్యకు వెంటనే ముగింపు పలకాలని ఆదేశించారు. ఇక ముందు చేరికల సమయంలో సంబంధిత నియోజకవర్గాల నేతలకు సమాచారం ఇవ్వాలని అధిష్టానం సూచించినట్టు సమాచారం. అలాగే, చేరికలపై పీసీసీ నాయకత్వానికి హై కమాండ్ దిశా నిర్దేశర చేసినట్టు తెలిసింది.

## ప్రజ్వల్ రేవణ్ణకు చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

స్టేషన్‌లో నమోదైన కేసులో ప్రజ్వల్, ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ నిందితులుగా ఉన్నారు. లైంగిక నేరాల కేసులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) కస్టడీలో ప్రస్తుతం ప్రజ్వల్ ఉ న్నారు.ప్రజ్వల్ రేవణ్ణ ప్రమేయం ఉన్నట్టు చెబుతున్న లైంగిక దాడుల వీడియోలు 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు వెలుగులోకి రావడం ఒక్కసారిగా సంచలనమైంది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం 'సిట్'ను ఏర్పాటు చేయగా, అప్పటికే జర్మనీ పారిపోయిన ప్రజ్వల్ సిట్ చర్యలతో దిగొచ్చారు. సిట్ విజ్ఞప్తితో బ్లూ కార్నర్ నోటీసును ఇంటర్‌పోల్ జారీ చేసింది. ఈ క్రమలో మే 31న విచారణ కోసం జర్మనీ నుంచి తిరిగొచ్చిన ప్రజ్వల్‌ను సిట్ అదుపులోనికి తీసుకుంది. కాగా, పలువురు మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలపై ప్రజ్వల్ రేవణ్ణ సోదరుడు సూరజ్ రేవణ్ణను కూడా పోలీసులు గత శనివారం అరెస్టు చేశారు.

## లోక్‌సభ స్పీకర్‌గా ఓంబిర్లా ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

విపక్ష ఎంపీలు బలపర్చారు. అనంతరం స్పీకర్ పదవికి ఎన్నిక చేపట్టారు. మూజువాణీ ఓటుతో చేపట్టిన ఈ ఎన్నిక ప్రక్రియలో ఓం బిర్లా విజేతగా నిలిచారు. స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. అనంతరం ఓంబిర్లాను మోదీ, రాహుల్, కిరణ్ రిజుజు సాదరంగా సభాపతి స్థానం వద్దకు తీసుకెళ్లి స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. స్పీకర్ పదవికి ఈ సారి ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు ప్రతిపక్షాలతో జరిపిన చర్చలు ఫలించలేదు. డిప్యూటీ స్పీకర్ పదవిని ఇవ్వాలన్న షరతుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో స్పీకర్ స్థానానికి విపక్ష ఇండియా కూటమి అభ్యర్థిని నిలిపింది. ఇండియా కూటమి తరఫున సీనియర్ ఎంపీ కొడికున్నిల్ సురేశ్ బరిలో నిలిచారు. దీంతో గత 50 ఏండ్లలో తొలిసారిగా, స్వతంత్ర భారత చరిత్రలో మూడోసారి లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. ఈ క్రమంలో 18వ లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. బుధవారం లోక్‌సభలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో ఇండియా కూటమి అభ్యర్థిపై మూజువాణి ఓటుతో విజయం సాధించారు. ఓం బిర్లా కోటా-బుంది లోక్‌సభ స్థానం నుంచి మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మోదీ 2.0 ప్రభుత్వంలో లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసారి కూడా ఉన్‌డిఎ ఆయనను లోక్‌సభ స్పీకర్ అభ్యర్థిగా ప్రకటించింది. ఇతర పార్టీలు కూడా బయటి నుండి ఓం బిర్లాకు మద్దతు పలికారు. దీంతో ఓం బిర్లా రెండవసారి లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఓం బిర్లా వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన రాజస్థాన్‌కు చెందిన బలరాం జాఖర్‌తో సమానంగా నిలిచి చరిత్ర సృష్టించారు. ఇప్పటి వరకు లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండుసార్లు ఎన్నికై తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఏకైక లోక్‌సభ స్పీకర్‌గా బలరాం జాఖర్ నిలిచారు. తెలుగు వారైన నీలం సంజీవరెడ్డి, జిఎంసి బాలయోగి వంటి అనుభవజ్ఞులైన నాయకులు, సంగ్మా కూడా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్ అయినప్పటికీ 5 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు. బలరామ్ జాఖర్ 1980 నుండి 1985 వరకు తిరిగి 1985 నుండి 1989 వరకు తన రెండు పర్యాయల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఇక రెండు పర్యాయాలు లోక్‌సభ చేసిన వారిలో ఎం.ఏ. అయ్యంగార్ ప్రథముడు. స్వాతంత్ర భారత దేశంలో మొట్ట మొదటి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ అయిన అయ్యంగార్, మార్చి 8, 1956 నుండి మే 10, 1957 వరకు స్పీకర్‌గా పనిచేశారు. ఆపై మళ్లీ మే 11, 1957 నుండి ఏప్రిల్ 16, 1962 వరకు ఎన్నికయ్యారు. లోక్‌సభ తొలి స్పీకర్ గణెళిష్ వాసుదేవ్ మావలంకర్ మరణం తర్వాత అయ్యంగార్ తొలిసారి స్పీకర్ అయ్యారు. అయ్యంగార్ సభాపతిగా ఆమోదించిన మైలురాయి చట్టాలలో వరకట్న నిషేధ చట్టం ఒకటి. ఇక తర్వాత డాక్టర్ గుర్దియాల్ సింగ్ ధిల్లాన్ ఆగస్టు 8, 1969న మొదటిసారిగా లోక్‌సభ స్పీకర్ అయ్యారు. మార్చి 17, 1971 వరకు ఆ స్థానంలో కొనసాగారు. స్పీకర్‌గా అతని రెండవ పదవీకాలం మార్చి 22, 1971న ప్రారంభమై డిసెంబర్ 1, 1975 వరకు కొనసాగింది.

ఓం బిర్లా విషయానికి వస్తే, ఇప్పటివరకు పోటీ చేసిన ఆరు ప్రధాన ఎన్నికల్లో అజేయంగా నిలిచారు. 2019లో బీజేపీ ఆయనను లోక్‌సభ స్పీకర్‌గా చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. రెండోసారి ఎంపీ అయిన బిర్లా లోక్‌సభ స్పీకర్ కావడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఇక మరోసారి ఓం బిర్లాను ఎన్డీయే అభ్యర్థిని చేసింది. లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండోసారి ఎన్నికైన ఓం బిర్లా సభలో చేసిన తొలి ప్రసంగం సందర్భంగా ఆయన 'ఎమర్జెన్సీ అంశాన్ని ప్రస్తావించారు. అత్యయిక స్థితి నాటి విషాదాన్ని గుర్తుచేసుకుంటూ సభలో మౌనం పాటించారు. అయితే, స్పీకర్ ప్రసంగంపై కాంగ్రెస్ సహా విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి.

## తొందరపడి పార్టీ మారకండి

మొదటిపేజీ తరువాయి..

ఈ తరుణంలో కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో వరుస భేటీ అవుతున్నారు. నిన్న పలువురు ఎమ్మెల్యలతో కేసీఆర్ మంతనాలు జరపగా.. ఇవాళ హరీశ్ రావు, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, సుధీర్ రెడ్డి,బండారి లక్ష్మారెడ్డిలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ మారుతున్న నేతల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తొందరపడొద్దని ఎమ్మెల్యేలకు కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది. కాగా మంగళవారం ఎర్రవల్లిలోని ఫాంహౌజ్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డిలు హాజరైన విషయం తెలిసిందే.

## వేలకోట్లు నీటిపాలు చేశారు

మొదటిపేజీ తరువాయి..

కుంగిపోయింది. ప్రాజెక్టు నిర్మాణ మెటిరీయల్ సక్రమంగా లేదు, నిర్వహణ కూడా సరిగా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకురాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుంది. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరాం. ఇంజినీర్ల సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసింది. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. విచారణ కమిషన్ వేయాలని కోరిందే భారాస. కమిషన్ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీలో ఆ పార్టీ కోరింది. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలి. విచారణ కమిటీని రద్దు చేయించి.. వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ తమపైన ఉన్న కేసులను ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యం. భారాస పాలనలో మాపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరుతున్నా. బొగ్గు గనులను వేలం వేయడమంటే అది ప్రైవేటీకరణకు దారి తీస్తుంది. బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా' అని కోదండరాం తెలిపారు.

## అమిత్ షాపై అభ్యంతకర వ్యాఖ్యలు

### జూలై2న హాజరు కావాలంటూ కోర్టు తాఖీదు

లక్నో,జూన్26: కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అభ్యంతకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపిస్తూ దాఖలు చేసిన పరువునష్టం కేసులో జులై 2వ తేదీన తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఎంపి-ఎమ్మెల్యే కోర్టు బుధవారం ఆదేశించింది. ఈ కేసులో తనను కూడా ప్రతివాదిగా చేర్చుకోవాలంటూ రాంప్రతాప్ అనే వ్యక్తి చేసిన అభ్యర్థనను పిటిషనర్ తరపు



న్యాయవాది సంతోష్ కుమార్ పాండే వ్యతిరేకించారు. రాంప్రతాప్ అనే వ్యక్తి బాధితుడిని కాని ఈ కేసుతో సంబంధం ఉన్న వ్యక్తి కాని కాదని పాండే వాదించారు. అయితే పాండే వాదనను రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా తోసిపుచ్చారు. అయితే ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం రాం ప్రతాప్ అభ్యర్థనను కొట్టివేస్తూ జులై 2న తుదపరి విచారణ రోజున రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ 2018లో రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు దాఖలైంది. బిజెపి నాయకుడు విజయ్ మిశ్రా ఈ కేసు దాఖలు చేశారు.

## ఢిల్లీ లిక్కర్‌కేసులో మరో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా,ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్ట్ చేసింది.ఆయన అరెస్ట్‌కు కోర్టు బుధవారం అనుమతించడం తో రౌస్ అవెన్యూ కోర్టు లోనే సీబీఐ అదుపు లోకి తీసుకుంది. అనంతరం న్యాయమూర్తి అమితాబ్ రావత్ ఎదుట హాజరుపరిచిన అధికారులు ఐదు రోజుల కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే కేసులో ట్రయల్ కోర్టు గత గురువారం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయగా, దీనిపై ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. దిగువ న్యాయస్థానం తమ వాదనలకు తగినంత సమయం ఇవ్వలేదని ఆరోపించింది. దీంతో ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఈడీ సమర్పించిన ఆధారాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమైందని, బెయిల్ మంజూరులో నిర్ణయం తీసుకునేటప్పుడు సమగ్ర పరిశీలన చేయలేదని ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో కేజీవ్రాల్ పిటిషన్ వేశారు. అయితే హైకోర్టు నిర్ణయం వెలువడిన తరువాత దీనిపై విచారణ చేపడతామని స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు వెలువడడంతో బుధవారం దీనిపై విచారణ చేపట్టింది.అయితే ఈ పిటిషన్‌ను తాజాగా కేజ్రీవాల్ తరఫున న్యాయవాదులు వెనక్కు తీసుకున్నారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని కేజ్రీవాల్ కోరగా, అందుకు జస్టిస్ మనోజ్‌మిశ్రా, జస్టిస్ ఎస్వీస్ భట్టిల ద్విసభ్య ధర్మాసనం అనుమతించింది. హైకోర్టు పూర్తిస్థాయి ఉత్తర్వులు, సిబిఐ అరెస్ట్ వంటి పరిణామాల నేపథ్యంలో సమగ్ర పిటిషన్ దాఖలు చేస్తామని కేజ్రీవాల్ తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానానికి తెలిపారు. అయితే కేజ్రీవాల్ అరెస్ట్‌కు సీబీఐకి కోర్టు అనుమతివ్వడంపై ఆయన తరఫు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడిన చర్యగా వ్యాఖ్యానించారు. ఇప్పటికే కేజ్రీవాల్‌ను 9 గంటల పాటు ఏప్రిల్‌లో సిబిఐ ప్రశ్నించిందని, ఆయన తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి అన్నారు. ఈ కేసు ఆగస్టు2022 నుంచి పెండింగ్‌లో ఉంది.. నన్ను సాక్షిగా పిలిచారు.. నేను హాజరయ్యాను. తొమ్మిది గంటల పాటు విచారణ జరిగింది. అప్పటి నుంచి ఒక్క నోటీస్ కూడా సిబిఐ నుంచి రాలేదు. సాక్షి నుంచి నిందితుడిగా ఎలా మారారు. ఇది చాలా దారుణం అని మండిపడ్డారు. తన వాదన వినిపిస్తూ కేజ్రీవాల్ దురుద్దేశంతో కూడిన అనవసర ఆరోపణలు చేస్తున్నారని సిబిఐ పేర్కొంది.

## ఘనంగా ఆషాఢబోనాల ఉత్సవాల నిర్వహణ

మొదటిపేజీ తరువాయి..

ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయాన్ని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ ఉత్సవాలను నిర్వహించాలని దేవాదాయ శాఖ అధికారులను మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. గోల్కొండ కోటలో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రులు కొండాసురేఖ, పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. మీటింగ్ కి అటెండ్ కానీ అధికారులపై మంత్రి కొండా సురేఖ సీరియస్ అయ్యారు. మీటింగ్ కు రాని అధికారులకు మెమోలు ఇష్యూ చేయాలని ఆదేశించారు. లక్షల మంది జరుపుకునే పండుగకు సంబంధించి మీటింగ్ పెడితే. మంత్రులు, మేయర్ వస్తే అధికారులు రారా అని ప్రశ్నించారు. గోల్కొండ కోటలో 9 వారలు బోనాలు సమర్పించే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు మంత్రి. ప్రతి ఆదివారం, మంగళవారం, గురువారం భక్తులు వస్తారని తెలిపారు.

## జిహెచ్‌ఎంసిలో కంటోన్మెంట్ విలీనం


మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వానికి తెలియజేశారు. కంటోన్మెంట్ బోర్డుల పరిధిలోని ప్రాంతాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసే అంశంపై కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి ఎ.గిరిధర్ న్యూఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల ఉ న్నతాధికారులతో మంగళవారం వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బ్రిటిష్ పాలన నుంచి దేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర మంత్రి గిరిధర్‌ఈ సందర్భంగా తెలిపారు. అందువల్ల విలీన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్రాలను కోరారు. ఇందుకు స్పందించిన సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ.. కేంద్ర ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమ్మతి తెలిపిందని వివరించారు. కంటోన్మెంట్ పరిధి నుంచి సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలు(సివిల్ ఏరియా) తొలగింపు విధివిధానాల ఖరారుకు కేంద్రం ఏర్పాటుచేసిన కమిటీ రాష్ట్ర ప్రభుత్వంతో ఇంకా చర్చించలేదని తెలిపారు. విలీన ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసి పని చేస్తున్నదని చెప్పారు. మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, మున్సిపల్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## ఫిరాయింపుల చట్టం అపహాస్యం

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడారు. పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ. పార్టీ ఫిరాయింపులు మంచిది కాదు.. దీన్ని మనం పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. చట్టాన్ని మరింత బలోపేతం చేస్తాం. ఫిరాయింపు జరిగిన రోజే.. లోక్‌సభలో కానీ, రాజ్యసభలో కానీ, అసెంబ్లీలో కానీ ఆ అభ్యర్థి యొక్క సభ్యత్వం రద్దయ్యే విధంగా చట్టం తీసుకువస్తామని మొన్నటి ఎన్నికల్లో హామీ ఇచ్చారు. పాంచ్ న్యాయ్ సూత్రాల్లో కూడా దాన్ని చేర్చారు. ప్రజలు కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోను చూసి ఓట్లు వేశారు. ఓట్లు వేసిన ప్రజలను కూడా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోంది. ఇలాంటి



సిగ్గుమాలిన పని కాంగ్రెస్ పార్టీ చేయకూడదు అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్పష్టంగా చెబుతున్నారు. దానికి వ్యతిరేకంగా జీవన్ రెడ్డి రాజీనామాకు కూడా సిద్ధపడ్డారు అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు చట్టం ప్రకారం మేం విలీనం అవుతాం అని చెప్పారు. ఆ మేరకు సీఎల్పీని చట్టబద్ధంగా విలీనం చేశారు. కేసీఆర్ ఎలాంటి ఉల్లంఘనకు పాల్పడలేదు. మీ సభ్యులకే మీ పార్టీపై విశ్వాసం లేక 23 మంది ఎమ్మెల్యేల మెజార్టీతో విలీనం చేశారని కోర్టు చెప్పింది. ఇవాళ్నేమో సిగ్గులేకుండా ఇంటింటికి వెళ్లి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నారు రేవంత్ రెడ్డి. కేసీఆర్ ఎవరికీ కండువాలు కప్పలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్వచ్ఛందంగా నాడు బీఆర్ఎస్‌లో చేరారు అని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు.

నిజాం వైద్యవిజ్ఞాన సంస్థ
పంజాగుట్ట, హైదరాబాద్-500082. www.nims.educ.in
RC No: 14/EE/43/2024-25 Date: 26-06-2024
ఈ దిగువ పనుల కోసం నమోదిత సంస్థలు/కాంట్రాక్టర్లు/తయారీదారు నుండి టెండర్లు ఆహ్వానించబడ్డాయి
ఎ) BSL-2 ప్రయోగశాల కోసం CAMC బి) AMC వద్ద SITC యొక్క స్ప్లిట్ ఎయిర్ కండిషనింగ్ యూనిట్లు సి) కెమెరాల ఏకీకరణ కోసం ఇంటర్నెట్ బ్యాండ్‌విడ్త్ వేగాన్ని అప్‌గ్రేడ్ చేయడం-కాల్ 3 డి) 630kVA DG సెట్ కోసం 3.5CX 400 Sq.mm కేబుల్ అందించడం మరియు వేయడం
బిడ్డర్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలి. చివరి తేదీ 28 జూన్ 2024
DIPR R.O. No. : 183-DP/CL/ADVT/1/2024-25, Date: 26-06-2024 సం/- మెడికల్ సూపరింటెండెంట్

## చినుకు పడితే చిత్తడే రోడ్లన్నీ బుడదమయం ప్రజా సమస్యలను పరిష్కరించే నాధుడే కరువయ్యారు.

ప్రజా జ్యోతి. కొమరం భీం జిల్లా 26/06/2024

కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని వివిధ మండలాలలో సరైన రోడ్లు లేక రోడ్లు ఉంటే వాటికి బ్రిడ్జిలు లేకపోవడం తో చాలా ఇబ్బంది పెడుతున్న స్థానిక ప్రజానీకం ఇటు చూసిన రోడ్లన్నీ బుడదమయం చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడి బుడదమయం రోడ్లు కావడంతో ప్రయాణికులకు నరకయాతేనే ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నరకయాతన అనుభవించాల్సిందేనా ఇట్టి సమస్యలను పరిష్కరించే నాధుడే కరువయ్యారు. నాయకులను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ విలువైన ఓటును వేసి గెలిపించుకుంటే వారు ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి ఈ పార్టీ నుంచి ఆ పార్టీకి మారుతున్నారే తప్ప స్థానిక సమస్యలను మాత్రం గాలికి వదిలేసిన సందర్భం పార్టీ మారడంలో చూపించిన శ్రద్ధ తమను గెలిపించిన ప్రజల సమస్యలను తీర్చే విషయంలో ఎందుకింత ఆలస్యం ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు పల్లెల్లో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని స్థానిక ప్రజానీకం కోరుతుంది.

## నాయకుల మాటలు నీటి మూట లేన ?.

ప్రజా జ్యోతి. కొమరం భీం జిల్లా 26/06/2024

జిల్లాలోని వివిధ గ్రామాల్లోని ప్రజా సమస్యలను పరిష్కరించే దశకు రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో అబద్దాల హామీలతో ప్రజల విలువైన ఓటును తమకే వేయాలని మాయ మాటలు చెప్పి అబద్ధపు హామీలతో గెలిచి పల్లెల్లో ఉ



న్నటువంటి స్థానిక సమస్యలను గాలికి వదిలేయడమే కాకుండా తమను నమ్మి ఓటేసిన వారిని మరచి పార్టీలు మారే పరిస్థితిలో జిల్లా రాజకీయ నాయకుల పరిస్థితి నెలకొంది. చెప్పుకోవడానికి తమను నమ్మి ఓటేసిన ప్రజల సమస్యలు తీర్చేందుకు పార్టీ మారుతున్నాము ఉన్నామని గొప్పలు చెప్పుకుంటున్నా నాయకులు మరి పల్లె వాసుల సమస్యలు ఎప్పుడు తీర్చేది. మా సమస్యలు ఎప్పుడూ నెరవేరేది రాజకీయ నాయకుల హామీలు నీటి మూటలు గానే మిగిలే పరిస్థితి నెలకొంది. ఏటికి ఏమైనా కానీ పల్లె వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం

హొదండేపల్లి,జూన్26(ప్రజాజ్యోతి )

:మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని దండేపల్లి ఎస్సై లింగంపల్లి భూమేష్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా దండేపల్లి పోలీస్‌ల ఆధ్వర్యంలో బుధవారం దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులచే బస్టాండ్ వరకు ప్లే కార్డులతో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ




నిర్వహించి డ్రగ్స్ నిర్ములన పై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా దండేపల్లి ఎస్సై లింగంపల్లి భూమేష్ మాట్లాడుతూ యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదనిఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్, ఫ్యాషన్‌గా భావిస్తున్నారని అన్నారు.ప్రస్తుతం యువత విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అందమైన జీవితాన్ని గడపాలని అన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. స్కూల్స్, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా, అక్రమరవాణా ,సరఫరా ,విక్రియంచేసిన వారిపై కేసులు నమోదు చేసి జైలు కు పంపడం జరుగుతుందన్నారు. ఒక్కసారి కేసు నమోదు ఐనట్లయితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక భవిష్యత్తు నాశనం అయి ఇబ్బంది పడవలసి వస్తుందని సూచించారు.డ్రగ్స్ నిర్ములన కోసం రానున్న రోజుల్లో ప్రత్యేక చట్టాలను అమలు చేస్తుందని అన్నారు.డ్రగ్స్ నిర్మల కోసం ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిసగోని శంకర్ గౌడ్, ఏఎస్ఐ పున్నం, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారుల సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

మంచిర్యాల( ప్రజాజ్యోతి )జూన్. 26

మంచిర్యాల జిల్లా అధికారుల హౌజ్ బిల్డింగ్ మ్యుచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్-మంచిర్యాల జిల్లా సభ్యుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా



ఎన్నుకున్నట్లు నూతన జిల్లా అధ్యక్షుడు చాతరాజుల దుర్గాప్రసాద్ (ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి.) తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసినట్లు తెలిపారు. నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా యస్. కిషన్ (జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి), కోశాధికారిగా ఏ.పురుషోత్తం (జిల్లా వయోజన విద్య శాఖ ప్రాజెక్టు అధికారి), ఉపాధ్యక్షులుగా వి.గణపతి నాయక్ (జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి), ఆర్.శైలజ (జిల్లా ఇంటర్మీడియట్ అధికారి), అసిసోయట్ ప్రెసిడెంట్గా డి. వెంకటేశ్వర్రావు (జిల్లా పంచాయతీ అధికారి), కె. చిన్నయ్య (జిల్లా సంక్షేమాధికారి), సంయుక్త కార్యదర్శులుగా యస్. యాదయ్య (జిల్లా విద్యాధికారి), యన్.రాజేశ్వరి (జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి), యం.గంగారం (జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి), కె. తిరుపతి (లీడ్ డిస్ట్రిక్ మేనేజర్), ఆర్గనైజర్ కార్యదర్శిగా పి.రవీందర్ రెడ్డి (షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు), యం.స్వామిరెడ్డి (పంచాయతీరాజ్ ఈ.ఈ.), యం.శ్రీనివాస్ (ల్యాండ్ సర్వే), ముఖ్య సలహాదారులుగా సబావత్ మోతిలాల్ (జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)), నర్సింహాచారి (రోడ్లు-భవనాల శాఖ), న్యాయ సలహాదారులుగా యం. హరనాథ్ (జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్), కె. రాజ్వీరు (జిల్లా యువజన క్రీడా అధికారి), కార్యవర్గ సభ్యులుగా జి.గోపాల్ (జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్), వి.ఉదయ (డి.హెచ్.యస్.ఓ.), వై.గజానంద్ (జిల్లా మార్కెటింగ్ అధికారి)లు ఎన్నికైనట్లు తెలిపారు.

## మాధక ద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులతో పోలీసుల అవగాహన ర్యాలీ

భీమిని జూన్ 26 (ప్రజా జ్యోతి).

భీమిని పోలీసులు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భీమిని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు మాదకద్రవ్యాలను వినియోగించడం వల్ల కలిగే ప్రమాదాలను స్లోగన్ల రూపంలో వినిపిస్తూ ర్యాలీ నిర్వహించారు ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాల పై అవగాహన పెంచుకోవాలని ఎస్సై విజయ్ కుమార్ అన్నారు ర్యాలీ అనంతరం ఎస్సై మాట్లాడుతూ మాదకద్రవ్యాలైన హెరాయిన్ గంజాయి గుడుంబా తదితర మత్తు పదార్థాలకు విద్యార్థులు యువత దూరంగా ఉండటంతో పాటు విద్యార్థులు వారి ఇళ్లలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని గ్రామాల్లో ఎవరైనా వీటిని వినియోగిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వీటికి అలవాటు పడడం వల్ల ఆరోగ్యం దెబ్బ తినడంతో పాటు ప్రాణాంతకంగా మారి మనిషి మరణించే అవకాశాలు ఉన్నాయని యువత విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకొని దూరంగా ఉండడానికి ప్రయత్నించాలని అన్నారు ఇవే కాకుండా గ్రామాల్లో ఎలాంటి అలజడులు జరిగిన రాత్రి వేళలో ఆకతాయి యువకులు ఈవ్ టీజింగ్ కు పాల్పడ్డ వెంటనే 100కు సమాచారం అందించాలని సూచించారు విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకొని మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇప్పటినుంచే క్రమశిక్షణతో మెదిలితే భవిష్యత్తులో మంచి మనసులుగా సమాజంలో పేరు పొందుతారని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి ఉపాధ్యాయులు పోలీసులు ఏ ఎస్ ఐ తిరుపతి పోచమల్లు రాజ్ కుమార్ సుధీర్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

- హాజరైన ఎక్సైజ్ సీఐ జె . ఇంద్రప్రసాద్ మరియు సిబ్బంది
- ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమం

బెల్లంపల్లి,జూన్ 26(ప్రజా జ్యోతి)

జీవితాలను చిన్నాభిన్నం చేసే మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు విద్యార్థిని, విద్యార్థులు ప్రజలు దూరంగా ఉండాలని బెల్లంపల్లి ఎక్సైజ్ సీఐ ఇంద్ర ప్రసాద్ కోరారు. బుధవారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కోఆర్డినేటర్లు డాక్టర్ కాంపల్లి శంకర్, ఎంఏ రేష్మ ల సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని నినాదాలు చేస్తూ మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు అప్రమత్తం కావాలి : డిగ్రీ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువతీ యువకులు ఎలాంటి వ్యసనాలకు బానిస కాకుండా ఉంటే అందమైన భవిష్యత్తు సొంతమవుతుందని ఎక్సైజ్ సిఐ ఇంద్రప్రసాద్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందిస్తున్న డిగ్రీ ఉన్నత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ సన్మార్గంలో ప్రయాణించాలని ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ ఆకాంక్షించారు. ప్రతి వ్యక్తి ఉన్నత భవిష్యత్తుకు విద్యార్థి జీవితం పునాదిరాయిలా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ పి. శ్రీలత, ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్, ఎస్ఐ, శారద కానిస్టేబుళ్లు, శిరీష శ్రీలత విజయ గణేష్ సతీష్ గౌడ్ వాజిదిన్ దినేష్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ కాంపల్లి శంకర్, ఎంఏ రేష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## అఖిల భారత రైతు కూలీ సంఘం వాల్ పోస్టర్ విడుదల

మంచిర్యాల ( ప్రజాజ్యోతి )జూన్ 26

మంచిర్యాల జిల్లా కేంద్రం ఐబీ చౌరస్తా ఏరియాలో వాల్ పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బి కాంతయ్య మాట్లాడుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి తేదీ 30/06/2024 స్థలం వర్తక సంఘం భవనం మహబూబాబాద్ జిల్లా. భూమి, భుక్తి, విముక్తి పోరాటాలు వర్ధిల్లాలి. ప్రియమైన రైతు కూలీ సోదరులారా! అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) సుమారు 5 దశాబ్దాలుగా దేశంలో, ఉమ్మడి రాష్ట్రంలో రైతు - కూలీల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తోంది. దున్నేవానికే భూమి దక్కాలని, కూడు, గూడు, నీడాకై ఉద్యమిస్తూ వస్తోంది. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని, కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులను అరికట్టాలనీ, అకాల వర్షాలకు, వడగండ్లకు పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని పోరాడుతోంది. ఆదివాసీలు, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు యివ్వాలని, ఫారెస్టు అధికారులు ఆక్రమించుకున్న పోడు భూములను తిరిగి ఆదివాసీలకు యివ్వాలనీ, వారిపై అక్రమంగా మోపిన తప్పుడు కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలనీ అన్నారు.కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు, దేశవ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, దేశ వ్యవసాయ రంగాన్ని ఐదా కార్పొరేట్ గుత్త సంస్థలకు అప్పజెప్పడానికి కుట్రలు చేస్తున్నారు అన్నారు.కేంద్రంలోని బిజేపీ (ఎన్డీఏ) ప్రభుత్వ విధానాలపై పంజాబ్, హర్యానా, రాజస్థాన్, తదితర రాష్ట్రాల రైతాంగం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమిస్తున్నారు. వారిపై లాఠీచార్జీలు, బాష్పవాయుగోళాలను ప్రయోగించడం, వాటర్ కెనాన్లతో దాడి చేయడం జరిగింది. ఏకంగా కేంద్ర మినిస్టర్ కొడుకే రైతులపైకి జీపు ఎక్కించి రైతుల చావుకు కారకుడయ్యాడు. దీనికి కేంద్ర ప్రభుత్వమే మూలకారణం. దేశానికి అన్నంపెట్టే రైతుల ఉసురు తీయడం రైతాంగం క్షమించరాని చర్య.రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, కనీస మద్దతు ధరల చట్టాన్ని అటకెక్కించారు. వ్యవసాయ రంగానికి, రైతులకు ఎటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదు.కార్పొరేట్ సంస్థలకు, మిలియనీరులకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తున్నారు. కానీ ప్రతినిత్యం కష్టపడి దేశానికి అన్నం పెడుతున్న రైతులు మాత్రం దినదినం గండం అప్పుల వూబిలో కూరుకుపోతున్నారు. వారి అప్పులను మాఫీ చేయడం లేదు. పైగా అప్పు క్రింద ఆస్తులు జప్తు చేస్తున్నారు. అవమానాలు భరించలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి దేశవ్యాప్తంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎ కె ఐ ఎం ఎస్ ) జిల్లా నాయకులు మండాల లక్ష్మి ఎస్ లవాణ్యా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కామెరా .అఖిల దామెర యువరాజ్ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు బి గోపీనాథ్.జిల్లా నాయకులు ఎం రమేష్ ఎస్.సంగన్న దుర్గం గంగారాం, తదితరులు పాల్గొన్నారు.




## మత్తు... ఓ యువత..ని బతుకుచిత్తు

-మత్తు పదార్థాలను మన సమాజం నుంచి తరిమి వేద్దాం-

-యువత గంజాయి కి దూరంగా సన్మార్గంలో నడవాలి

యువకులు ఉత్తమ ఆలోచనలతో -ముందుకు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: బోథ్ సీఐ రమేష్

బోథ్,జూన్,26(, ప్రజా జ్యోతి)

అదిలాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం సమాజం నుంచి గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టాలని ఉద్దేశంతో బోథ్



పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం బోథ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ రమేష్ తన సిబ్బందితో కలిసి ఊరేగింపుగాబోథ్ లోని తాసిల్దార్ కార్యాలయం నుండి అక్కడి పట్టణ వీధుల గుండా విద్యార్థులు యువకులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటిని వినియోగించడం వల్ల భవిష్యత్తు అందాకారమవుతుందని. వాటికి దూరంగా ఉండి ఉత్తమైన ఆలోచనలతో ముందుకు సాగి ఉత్తమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని. గంజాయి రహిత సమాజాన్ని నెలకొల్పే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉన్నదని. ఎవరైనా ఇటువంటి పంటల సాగు చేసినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని. సమాజంలో ఎవరైనా గంజాయిని విక్రయించినట్లు కార్యకరాపాలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని. దేశ భవిష్యత్తు ముఖ్యంగా యువత చేతుల్లోనే ఉందని వీటికి దూరంగా ఉండి. మంచి విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్సై రాము, ఎంపీడీవో రమేష్, పంచాయతీ అధికారి మహేందర్ రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుందర్, వ్యవసాయ శాఖ అధికారులు శ్యామ్, సంతోష్, మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఎంపిటిసి మహేందర్, మాసం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా సాగిన గ్రామసభ

-బోథ్ మండల కేంద్రంలోని వారసంతలో కనీస మౌలిక వసతులు కల్పించాలి

-సాయి నగర్ కాలనీవాసులకు స్మశాన వాటికను ఏర్పాటు చేయాలి

-సామాజిక కార్యకర్త పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్-

బోథ్,జూన్,26, (ప్రజా జ్యోతి):

బోథ్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో బోథ్ ఎంపీడీవో అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో గ్రామ ప్రజలు






పాల్గొని గ్రామంలో నెలకొన్న సమస్యలను ఏకరువు పెట్టారు. దీంతో సమావేశం వాడివేడిగా సాగింది. ఈ సందర్భంగా గ్రామ సభలో పలు సమస్యలను లేవనెత్తిన స్థానికుడైన సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ . బోథ్ పట్టణంలో నెలకొన్న పలు స్థానిక సమస్యలైన మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారసంతలో కనీసం మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లు, మూత్రశాలలు తాగునీటి వసతులు లేక అక్కడ ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని. గ్రామంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని. డ్రైనేజీ వ్యవస్థ పకడ్బందీగా నిర్వహించాలని. వచ్చే ది వ్యాధుల కాలం కావున ప్రజలు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా మురుగు కాలువల పరిశుభ్రత కొనసాగించాలని. కొంతవరకు పశువుల బెడద రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ తిరగటంతో జనాలు ఇబ్బందికి గురవుతున్నారని. సాయి నగర్ కాలనీవాసులు స్మశాన వాటిక లేక ఎంతగానో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని. ఇతర పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో దీనితో అక్కడి అధికారులు సానుకూలంగా విని త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇతర నాయకులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

శివాలయ రోడ్డు పనులకు భూమి పూజ

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

సిరికొండ జూన్ 26,( ప్రజా జ్యోతి)

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్ర భుత్వం చర్యలు తీసుకుంటుం దని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.







బుధవారం సిరికొండ మండలకేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయంలో 32 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి చెక్కు లను అంద జే శా ర ు. వ ు ం ద ు గా శివాలయానికి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపిట వే స్తున్న ఎకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. త్వరలో కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపా యలతో పాటు తులం బంగా రం ఇస్తామన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పి స్తున్నామని, త్వరలో 2500 వేలు అందజేస్తామన్నారు. పే దింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరమని పే ర్కొన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం శివాలయానికి రోడ్డు మంజూరు చేయడం జరి గిందని తెలిపారు.గ్రామాల అభి వృద్దే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.త్వరలో ప్రతి గడప గడపకు వెళ్లి సమస్యల ను తెలుసుకొని పరిష్కరిస్తామ న్నారు.ఇటీవల మృతి చెందిన ఆర్మీ జవాన్ కుటుంబాన్ని పరా మర్శించారు. ఆర్మీ జవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.మృతి పట్ల సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకులు, గ్రామ పటేల్ లు, గ్రామస్తులు తదితరులు పాల్గొ న్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### కలెక్టర్ విజెందిర బోయి



**మహబూబ్ నగర్ జూన్ 26 ( ప్రజా జ్యోతీ బ్యూరో )** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజెందిర బోయి అన్నారు. బుధ వారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్టేడియం గ్రౌండ్ నుండి తెలంగాణా కూడలి వరకు కలెక్టర్ విజయేందిర బోయి, మరియు జిల్లా ఎ స్పీ డి. జానకి, ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌరస్తా లో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ జీవితానికి డ్రగ్స్ అత్యంత ప్రమాదకరమని అన్నారు. కుటుంబ వ్యవస్థను చిన్న భిన్నం చేస్తుందని పేర్కొన్నారు విద్రోహశక్తుల చేతుల్లో యువత జీవితాలు చిన్నాభిన్నమవుతుందని వాపోయారు. తెలిసి తెలియని వయసులో పిల్లలు డ్రగ్స్ తీసుకుంటూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు కావాలని తమ అక్రమ ఆదాయం కోసం పిల్లలకు యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తున్నారు విద్యార్థులు పిల్లల భవిష్యత్తు కోసం మన రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు కర్చు పెడుతుంది, విద్యార్థులు తాత్కాలిక సంతోషాల జోలికి వెళ్లి బలి కావద్దన్నారు. పిల్లలు అడ్డదారులు తొక్కుతే కుటుంబమే కాకుండా సమాజం మొత్తం బాదపడాల్సి వస్తుందని మాదకద్రవ్యాల నివారణకు ఏ స్థాయిలో అయినా నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్ర వినియోగం మరియు రవాణా ప్రమాదకరంగా పరిణమిస్తున్న నేపథ్యంలో తెలంగాణ పోలీస్ శాఖ నిఘా విస్తృతం చేసిందని మాదకద్రవ్యాల నిరోధించడానికి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తామని, మాదకద్రవ్యాల రవాణాలో ఎంతటివారున్న ఉపేక్షించబోమని అన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల జోలికి పోకుండా సరైన నిర్ణయాలు తీసుకోని వారి జీవితాలను సక్రమమైన మార్గంలో ముందుకు వెళ్లాలని, మీరందరి భవిష్యత్తు చక్కగా ఉండాలని, చక్కగా చదువుకొని ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్న మీ తల్లిదండ్రుల ఆశలు ఆశయాలకు అనుగుణంగా జీవితంలో ముందుకు వెళ్లాలని ఒక్కసారి ఈ మాదకద్రవ్యాల బారిన పడి టేస్ట్ చూద్దామని అనుకున్నారంటే ఒక్కసారి తో ఆగిపోకుండా అనేకసార్లు తీసుకొనడం వలన మీ ఆరోగ్యము క్షీణించడమే కాకుండా మీపై క్రిమినల్ కేసులు కూడా అవుతాయి అట్టి కేసులలో కూడా 10 సంవత్సరాలు లేక జీవిత ఖైదు కూడా పడే అవకాశం ఉండడం వల్ల, మీ యొక్క జీవితం మొత్తం జైల్లో ఉండి శిక్షను అనుభవించవలసి వస్తుందన్నారు. యువత ఎవరు కూడా తమ జీవితాన్ని ఈ మాదకద్రవ్యాల బారిన పడకుండా చూసుకోవాలని అలాగే గంజాయి అమ్ముతున్నట్లు ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 కి గానీ, జిల్లా కంట్రోల్ రూం నెంబర్ 8712659360 గానీ లేకా మీ దగ్గరలోని పోలీసు స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ ను కంట్రోల్ చేయడం పోలీసులు మాత్రమే కాకుండా ప్రజలతోపాటు ఇతర విభాగాల సహకారం కూడా ఉండాలని అన్నారు కలిసికట్టుగా డ్రగ్స్ పై యుద్ధం చేస్తే డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ చూడొచ్చని తెలిపారు. అనంతరం జిల్లా పోలీసుల తరపున మాదకద్రవ్యాల నివారణ మరియు రవాణా పై వ్యాస రచన మరియు ఉపన్యాసం పోటీలు నిర్వహించగా, జిల్లా పరిషత్ కార్యాలయంలో హాల్ నందు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ జిల్లా ఎస్పీ డి. జానకి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, భాస్కర్ రెడ్డి, ఎక్సైస్ అసిస్టెంట్ కమిషనర్ జేరినా బేగం, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

* ఎస్సై సురేష్ గౌడ్
* ఎన్ ఎస్ ఎస్,పోలీసుశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 26 :** యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని మండల ఎస్సై సురేష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్,పోలీసుశాఖల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు,ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించు కుని యువతను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ,డ్రగ్స్ బారిన పడమని, తమకు మాట ఇవ్వాలని విద్యార్థినీ విద్యార్థులచే ప్రమాణం చేయించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. కళాశాలలు,ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.టోల్ ఫ్రీ నెం.14500కు సమాచారం అందించాలన్నారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ,యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ నరసింహులు, ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రామాంజనేయులు గౌడ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత




**అలంపూర్ (ప్రజా జ్యోతి) జూన్ 26:** ప్రజలకు హాని కలిగించి ప్రాణాలు హరించే మాదకద్రవ్యాలను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్సై నాగరాజు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ బారిన పడి నూరేళ్ల జీవితాన్ని బలి చేయకండి, డ్రగ్స్ బారినపడి చనిపోతే కుటుంబాలు రోడ్డున పడతాయని గుర్తు చేస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జరిగే కార్యక్రమాల్లో భాగస్వాములమవుతామని, డ్రగ్స్ బారినపడితే కలిగే పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగే కార్యక్రమాల్లో ముందుంటామని విద్యార్థులచే ఎస్సై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్థానిక జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయవాదులు, కోర్టుసిబ్బంది, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్ రెడ్డి, ఎంఈఓ అశోక్ కుమార్, కౌన్సిలర్లు, ఎక్సైజ్ శాఖ సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు మందుకు బానిస కావద్దు

* న్యాయమూర్తి గంట కవితా దేవి



**గద్వాల జూన్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** యువత మత్తు మందుకు బానిస కావద్దని,తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితా దేవి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎం ఏ ఎల్ డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సేవా సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి మాట్లాడుతూ, యువత మత్తుమందుకు, పొగాకు,మద్యానికి బానిసై,తమ విలువైన జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చదువుపై దృష్టి సారించి, తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. మత్తు మందుకు బానిసై,తమ ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని వాటికి దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.కలందర్ పాషా,వైస్ ప్రిన్సిపల్ శ్రీపతి నాయుడు,ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.లవీనా మంజులత,చీఫ్ లీగ్ ఎయిర్ కౌన్సిల్ వి.రాజేందర్,డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ డి.లక్ష్మన్న, డి ఎల్ ఎస్ ఏ సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మత్తుమందుకు వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రమాణం చేయించారు.

## అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించిన ఎస్సై



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి ) జూన్ 26:** డ్రగ్స్ అనే దుర్వినియోగ పానమును పాల ద్రోలుదం ఎవరైతే డ్రగ్స్ వాడతారో వారి జీవితం నాశనం మరియు కుటుంబం నాశనం అవుతుంది. జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమా రవాణా వ్యతిరేక దినోత్సవంను ఎర్రవల్లి చౌరస్తాలో, అవగాహన ర్యాలీ ప్రారంభించిన ఇటిక్యాల ఎస్ఐ వెంకటేశ్వర్లు. ఇటిక్యాల మండల విద్యాశాఖ అధికారి ఈ.రాజు ఈ సదస్సులో పాల్గొని వారు మాట్లాడుతూ..ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో.ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు ఇందులో భాగంగా ఎస్ ఐ వెంకటేశ్వర్లు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ తరిమికొడదాం యువత బ్రతుకు జీవితాన్ని కాపాడుదాం. మాదక డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత.డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత.నూరేళ్ల జీవితాన్ని డ్రగ్స్ కు మీరు బానిస అయ్యి కుటుంబాన్ని ఒంటగా చేయకు అనే నినాదాలతో పిల్లలు అవగాహన కల్పించే విధంగా నినాదాలు హోరెత్తించారు. మన యొక్క కుటుంబ సభ్యులను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులకు తెలియజేశారు.డ్రగ్స్ ఎక్కడైనా విద్యార్థులు గాని ఎవరైనా గాని వినియోగిస్తుంటే తక్షణమే మా పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.

ఎందుకంటే డ్రగ్స్ వాడినటువంటి వ్యక్తులు వారి యొక్క జీవితాన్ని నాశనము చేసుకోవడమే కాకుండా వారి యొక్క కుటుంబాలను కూడా రోడ్డుపాలు చేస్తారు కాబట్టి మనమందరం డ్రగ్స్ రహిత సమాజాన్ని రూపొందిద్దాం అని తెలిపారు,ఈ అవగాహన ర్యాలీలో వి ద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారని పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి.డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి. కర స్పాండెంట్ మధులిక రెడ్డి.ప్రిన్సిపల్ నందిని కేని తెలి పారు.

## పాఠశాల నూతన భవనానికి కృషి చేస్తా

* ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 26 జూన్:** పాఠశాల నూతన భవనానికి కృషి చేస్తానని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం బిజినపల్లి మండలం వట్టెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఈర్ల వెంకటయ్య పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి చాలా ఏళ్ల క్రితం నిర్మించిన పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని,త్వరలోనే గ్రామస్తులతో చర్చించి పాఠశాలకు కొత్త భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమృత్ రెడ్డి, రామకృష్ణ,భీమయ్య,లోక కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### జెడ్పి చైర్ పర్సన్ సరిత




**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 26 :** జోగులాంబ గద్వాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని జడ్పీ చైర్ పర్సన్ సరిత పిలుపునిచ్చారు. బుధవారం మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల కృష్ణవేణి చౌరస్తాలో మిషన్ పరివర్తన పేరుతో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జడ్పీ చైర్పర్సన్ సరిత ప్రారంభించారు.పాత బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీ అనంతరం ఆమె మాట్లాడుతూ,డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే నష్టాలపై విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ అవగాహనతో ముందుకెళ్లాలన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు యువత తమ వంతు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు చదువు పైనే దృష్టి పెట్టి తమ భవిష్యత్తును గొప్పగా తీర్చిదిద్దుకోవాలని, మాదకద్రవ్యాల బారిన పడితే జీవితాంతం బాధపడాల్సి వస్తుందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు పోలీసులే కాకుండా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా స్వీకరించి అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని,రాబోయే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, 1989 నుంచి ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని,దీని ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.డ్రగ్స్ అమ్మే వారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.డ్రగ్స్ బారిన పడిన యువతను కుటుంబ సభ్యులు అవసరమైన చికిత్స చేయించాలని కోరారు.జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు.17-18 ఏళ్లలోపు యువత డ్రగ్స్ బారిన పడేందుకు ఎక్కువగా అవకాశం ఉందని,ఈ సమయంలో వీరికి డ్రగ్స్ వలన కలిగే నష్టాల గురించి వివరించాల్సిన అవసరం ఉందన్నారు.డ్రగ్స్ బారిన పడకుండా విద్యార్థులు చక్కగా చదువుకోవాలని శారీరకంగా, మానసికంగా బలంగా ఉండవచ్చని పేర్కొన్నారు.యువత మత్తు పానీయాలు,సిగరెట్లు,గుట్కాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, పౌరులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా మాదక దవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా పటిష్టమైన చర్యలు చేపట్టిందని, జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు కట్టదుటమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ నార్కోటెక్ బ్యూరో ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి వీటి బారిన పడకుండా యువత సురక్షితంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి యం.సంతోష్ డ్రగ్స్ నివారణకు సంబంధించిన ప్రతిజ్ఞను విద్యార్థులు, అధికారులతో చేయించారు.డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలులో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఐయాం యాంటీ డ్రగ్ షోల్డర్ అనే పేరుతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద జడ్పీ చైర్ పర్సన్ సరిత, కలెక్టర్ బి.ఎం.సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు,తదితరులు సెల్ఫీలు దిగారు.అనంతరం ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్లో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధా రాణి, అదనపు ఎస్పీ గుణశేఖర్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ.వి.ఎం. గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ జూన్ 26 ( ప్రజా జ్యోతీ బ్యూరో )** జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఈ.వి.ఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి బుధవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్ళి ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని అధికారులను, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, అర్.డి. ఓ నవీన్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డి.టి.జాఫర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బందు విజయవంతం

**నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి)26 జూన్:** అఖిల భారతీయ విద్యా పరిషత్ రాష్ట్రశాఖ పిలుపుమేరకు బుధవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని ఏబీవీపీ పాలమూరు విభాగం కన్వీనర్ నరేష్ అన్నారు. కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలపై నిత్యం అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్నప్పటికీ చర్యలు తీసుకుంటామని హామీలు ఇ స్తూ డాటా దాట వేస్తుందని అన్నారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాల ఫీ జుల దోపిడీని అరికట్టడంలో,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల యజమానులు అధిక ఫీజులు వసూలు చేస్తు న్నారని దీంతో పేద మధ్య తరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివశంకర్ గౌడ్ ,కార్తీక్ ,సాయి కృష్ణ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి కార్మికులకు వేతనాల పెంపుకై డియంఈ ముట్టడి తరలి రండి




•తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి.సురేష్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్26(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు కనీస వేతనాల పెంపుకై, కాంట్రాక్టర్ల అవినీతి అక్రమాలపై జూలై మూడవ తేదీన చలో డీఎంఈ పేరుమీద వైద్య విద్య సంచాలకుల కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )రాష్ట్ర కార్యదర్శి సురేష్ తెలిపారు. బుధవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని ఎంసిఎచ్ విభాగంలో పారిశుద్ధ్య పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పారదర్శకంగా అందడం లేదని ఇందులో కాంట్రాక్టర్ల చేతివాటంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని అన్నారు.జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి 15600 రూపాయల నుండి పిఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ పోను 13600 రూపాయలు నేరుగా కార్మికుని ఖాతాలో జమ కావలసి ఉందని ఇదే జీవో 60 కింద ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి అమలవుతున్న థర్డ్ పార్టీ ఏజెన్సీ కింద పనిచేస్తున్న పారిశుద్ధ్య పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు మాత్రం అమలు కాకపోవడం శోచనీయమన్నారు. అప్పటి డిఎంఈ కాంట్రాక్టర్లకు దోచి పెట్టే విధంగా దొడ్డి దారిన తప్పుడు సర్కులర్ విడుదల చేసి కార్మికులను తీవ్రమైన అన్యానికి గురి చేశారని అన్నారు.ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.వైద్య విద్యా సంచాలకులు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి ఆసుపత్రి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి జి. గోపాలకృష్ణ,తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా నాయకులు ఎస్. దేవానంద్,ఎంసిఎచ్ విభాగ కార్మికులు మోహన్ నాయక్,అనిల్, భరత్,రవి, ఆంజనేయులు,మహేష్ ఉష, లక్ష్మి,కవితా రాణి, నాగమణి, ప్రేమకుమారి,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలి

•జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 26(ప్రజా జ్యోతి):** జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి, కొత్తకోట మున్సిపాలిటీలలో పర్యటించి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు.శానిటేషన్ సిబ్బంది హాజరుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పురపాలికల పరిధిలో ప్రధాన మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, చెత్త సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని మునిసిపల్ కమీషనర్లకు ఆదేశించారు. కాలువల్లో నీరు ఎక్కడా నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు.వనపర్తి పురపాలిక పరిధిలో గాంధీచౌక్ ప్రాంతంలో ఉన్న ప్రధాన మురుగు కాలువ,కొత్తకోట పురపాలిక పరిధిలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ప్రధాన కాలువల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు.శానిటేషన్ సిబ్బంది మురుగు కాలువలను శుభ్రపరచే సమయంలో గ్లౌస్,బూట్లు ధరించాలని చెప్పారు.పురాల్లో పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.వనపర్తిలోని పాత యూకో బ్యాంకు దగ్గర కొనసాగుతున్న బీటీ రోడ్డు విస్తరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. రహదారులపై మలుపుల దగ్గర సేఫ్టీ లైన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

**నర్సరీల పరిశీలన:** వనపర్తిలోని శ్రీనివాసపురంలో ఉన్న నర్సరీని, కొత్తకోట పట్టణంలో ఉన్న నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. నర్సరీలలో స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.నర్సరీలలో ఉన్న పెద్ద మొక్కలను అవసరమైన చోట నాటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మునిసిపల్ ఏఈలకు సూచించారు. లే అవుట్లు,పార్కులు, వాకింగ్ వేలు సహా టౌన్ లో మొక్కలు నాటడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి వేగంగా పూర్తి చేయాలన్నారు.కొత్తకోట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్మాణ చివరి దశలో ఉన్న యూత్ భవనాన్ని పరిశీలించి వారం రోజుల్లో మిగతా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల లక్ష్యం

## యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి.. సీఐ ధనుంజయ, ఎస్సై రామ్మూర్తి

కొండమల్లేపల్లి,జూన్ 26 ,ప్రజా జ్యోతి: ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం కొండమల్లేపల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో పట్టణంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. సీఐ ధనుంజయ, ఎస్సై రామ్మూర్తి కొండమల్లేపల్లి వారు మాట్లాడుతూ యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడినా సరే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి వచ్చే నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని




తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు,ఇతర నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు శాఖ, యువత మరియు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తుపదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, సమాచారం తెలపాలని కోరారు. వారిపై ఎన్డిపిఎస్ చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## బాలు నాయక్ కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### కొండమల్లెపల్లి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిల్లి కృష్ణ యాదవ్


కొండ మల్లేపల్లి,జూన్ 26, ప్రజాజ్యోతి: కొండమల్లెపల్లి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ గిరిజన సామాజిక వర్గానికి చెందిన దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని గిరిజన సామాజిక వర్గం నుంచి ఇప్పటి వరకు నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కలేదు,ఇప్పటికైనా గిరిజన సామాజిక వర్గానికి న్యాయం చేయడానికి దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా 70% జనాభా గిరిజన జనాభా కలిగి ఉండడం గిరిజనులలో గిరిజన మంత్రులు లేకపోవడం నిరాశకు గురి చేస్తుంది.కాబట్టి అత్యధిక గిరిజన జనాభా కలిగిన దేవరకొండ ప్రాంతానికి చెందిన నేనావత్ బాలు నాయక్ గారికి మంత్రివర్గంలో స్థానం కల్పించి గిరిజన బిడ్డల ఆత్మ గౌరవం పెంచాలని కోరుకుంటున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.



## పిల్లలకు అర్థమయ్యేలా బోధించండి

### ఐసిడిఎస్ డిపిఓ వెంకటరమణ

తుంగతుర్తి జూన్ 26 (ప్రజా జ్యోతి) ప్రతీ అంగన్‌వాడీ టీచర్ శిక్షణను సద్వినియోగం చేసుకోని, నేర్చుకున్న అంశాలకు అనుగుణంగా కేంద్రాల్లో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని



ఐసిడిఎస్ డిపిఓ వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న పూర్వ మాధ్యమిక విద్య శిక్షణ నిర్వహించగా బుధవారం ముగింపు కార్యక్రమంలో పాల్గొని శిక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తలు నేర్చుకున్న అంశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శిక్షణలో నేర్చుకున్న పూర్వ ప్రాథమిక విద్యాబోధన అంశాలను పిల్లలకు అర్థమయ్యేలా బోధించాలని సూచించారు.ఈ శిక్షణలో చెప్పే అంశాలు 3 నుంచి ఆరు ఏళ్లలోపు పిల్లల అవసరాలకు అనుగుణంగా రూపొందించారని తెలిపారు. శిక్షణలో భాగంగా మాస్టర్ ట్రైనర్ల ను ఇప్పటి వరకు నేర్పించిన అంశాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. అంగన్వాడి టీచర్లు తమకు ఇచ్చిన రికార్డులను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చిన మాస్టర్ ట్రైనర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు మంగమ్మ, లక్ష్మీ, అనురాధ, స్వరూప, వాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వానొచ్చి పాయే...గింజ మొలవదాయే

## వర్షం మూణ్నాళ్ల మురిపెమాయే ఈ ఏడు సవాళ్ల సాగేనా..?

తుంగతుర్తి జూన్ 26 (ప్రజా జ్యోతి) ముందుస్తుగా పలకరించి మురిపించిన తొలకరి వానలు అన్నదాతల ఆశలను అడియాశలు చేస్తున్నాయి. చిరుజల్లులను నమ్మి నాటుకున్న విత్తనాలు మండుతున్న ఎండలకు భూమిలోనే మాడిపోతున్నాయి. అడపాదడపా చినుకులే తప్పా ఖరీఫ్ ఉపయోగపడేంత వర్షమే కురవట్లేదు. గతేడాది ఇబ్బందులను మరిచి మలి సాగుకు సన్నద్ధమైన అన్నదాతకు ఆదినుంచే కష్టాలు స్వాగతం పలుకుతున్నాయి.ఈయేడూ సవాళ్ల సాగేనా? అన్నదాతలకు ఏటా సవాళ్ల సాగు తప్పట్లేదు. ప్రకృతి విపత్తులు, ధరల మాయ జాలానికి విలవిలలాడిన అన్నదాతకు ఈయేడూ కష్టాలు తప్పేలా లేవు. జిల్లాలో ఇప్పటికీ ఎండ తీవ్రతనే కొనసాగుతోంది. ఖరీఫ్ ఆరంభమై రెండు వారాలు గడుస్తున్నప్పటికీ నైరుతి రుతుపవనాల జాడలేదు. అడపాదడపా అన్నట్లు చిరుజల్లులు తప్పితే భారీ వర్షమే లేదు. ఆశతో విత్తనాలు వేసిన రైతులు కళ్లు కాయలు కాసేలా వానల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. విత్తన దశలోనే నష్టం చవిచూడాల్సి వస్తుందనే ఆందోళనతో కాలం వెల్లదీయాల్సి వస్తోంది.

ప్రతి ఏడాది ఇదే నెలలో పత్తి విత్తనాలు పెట్టేవాళ్లం. ఈ ఏడాది కూడా అదే ఆశతో విత్తనాలు విత్తాం. దేవుడు కూడా రైతులను కనికరిస్తలేదు. దిగుబడి కోసం ముందే పంట వేస్తే వాన దేవుడు కరుణిస్తలేదు. రైతును ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. చివరకు ఆ దేవుడు కూడా చిన్నచూపు చూస్తుండు. వర్షాలు లేకపోవడం వల్ల విత్తనాలు మొలకెత్తడం లేదు. నీళ్లు లేక నష్టపోతున్నాం. ఈ ఏడాది భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెప్పిన మాటలు నమ్మి పంట వేశాం. ఇప్పుడేమో నీళ్లు లేక ఇబ్బంది అవుతోందనీ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే తీవ్రంగా నష్టపోతామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. మరో రెండు



మూడు రోజుల్లో వర్షం కురువనట్లయితే ఎండ తీవ్రతకు విత్తనాలు నేలలోనే మాడిపోయే ప్రమాదం ఉంది. మరోసారి విత్తనం వేసుకోవాల్సిన దుస్థితి నెలకొందనీ బాధపడుతూ వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.

## ఘనంగా పనిమటి అంజయ్య పుట్టినరోజు వేడుకలు

అడ్డగూడూరు జూన్ 26 ప్రజా జ్యోతి న్యూస్ ః: అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన పనుమటి అంజయ్య 50వ పుట్టినరోజు వేడుకలు రజక సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి నర్సయ్య ఆధ్వర్యంలో హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప నుమటి అంజయ్యను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, శుభాకాంక్షలు తెలిపారు. పనుమటి అంజయ్య మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన



మిత్రులకు శ్రేయోభిలాషులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పవన్ సాయి హాస్పిటల్ అధినేత ఆలేటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి, దామర్ల వీరయ్య, కంబాల వీరయ్య గంట్ల భద్రయ్య , కన్నెబోయిన శీను , కేసారపు ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసైతే బ్రతుకు చిత్తే:

హుజూర్ నగర్ జూన్ 26(ప్రజా జ్యోతి) మాదకద్రవ్యాల వినియోగానికి బానిసైతే ఆ వ్యక్తి బ్రతుకు చిత్తవుతుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ అన్నారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా గంజాయి రవాణా ఎక్కువైనట్లుగా మీడియా ద్వారా తెలుస్తుందని ఇది దేశ ప్రజల భవిష్యత్తుకు




అత్యంత ప్రమాద సూచిక అన్నారు. మాదక ద్రవ్యాల రవాణాను, అమ్మక కొనుగోళ్ళ ను భావి భారత పౌరులుగా విద్యార్థినీ, విద్యార్థులు అడ్డుకొని వారిని చట్టానికి పట్టించాలన్నారు. అలాగే విద్యార్థినీ, విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని తద్వారా మీ బంగారు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల కేసులలో ముద్దాయిగా ఉంటే అతను జైలు నుండి బయటకు రావడం కష్ట సాధ్యమని అలాగే కేసు విచారణలో అతనిపై నేరం నిరూపణ అయితే కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. తనను తన సోదరుడిని తమ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోనే చేర్పించారని తాము శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డామన్నారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో చదవటం చిన్నతనంగా భావించవద్దని సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారందరూ ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదివి ప్రయోజకులయ్యారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు ఎం ఎస్ రాఘవరావు, కుక్కడపు సైదులు, బానోతు శంకర్ నాయక్, షేక్ సైదా హుస్సేన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, హుజూర్ నగర్ సి.ఐ, ఎస్.ఐ లు చరమందరాజు, ముత్తయ్య, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది శ్యామ్ కుమార్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలి

### యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్

కొండమల్లేపల్లి, జూన్ 26, ప్రజాజ్యోతి: 10%శాతం జనాభా ఉన్న లంబాడీలను రాష్ట్ర మంత్రివర్గంలో ఎస్టీ లంబాడ కోటలో దేవరకొండ ఎమ్మెల్యే కి మంత్రి పదవి ఇవ్వాలని యువజన కాంగ్రెస్ కొండమల్లేపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్ అన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఉమ్మడి నల్లగొండ జిల్లా జడ్పీ చైర్మన్ గా పనిచేసిన అనుభవం ఉన్న బాలు నాయక్ కి లంబాడా కోటలో మంత్రి పదవి ఇవ్వాలని వారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని కోరుతున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.



## రిపోర్టర్ నాగరాజుకు టీజేయు ఆర్థిక సాయం అందజేత.

ఆలేరు, జూన్ 26,(ప్రజాజ్యోతి): ఆత్మకూరు మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గడ్డం నాగరాజు కుటుంబానికి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షా నూర్ బాబా ఐజేయు జిల్లా కమిటీ తరపున రూ 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల నాగరాజు తండ్రి గడ్డం మురళి అనారోగ్యంతో మరణించగా బుధవారం జరిగిన దశదిన కార్యక్రమంలో భాగంగా ఎండి షా నూరు బాబా వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మురళి



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐజేయు జిల్లా కమిటీ తరపున 5000 ఆర్థిక సాయం, 50 కిలోల మేలురకం బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా షానూరు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఏ ఒక్కరికి ఆపద వచ్చిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ జిల్లా సహాయ కార్యదర్శి వేముల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్, షేక్ అజీజ్, ఆత్మకూరు మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## నార్కట్ పల్లి -అద్దంకి రహదారి పై నాలుగు ఫ్లైఓవర్స్ నిర్మాణం

మిర్యాలగూడ, జూన్ 26,( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) ప్రత్యేక దృష్టి సారించారు... నియోజకవర్గంలో విస్తరించి ఉన్న నార్కట్ పల్లి– అద్దంకి రహదారిని పునరుద్ధరించేందుకు కంకణం కట్టుకున్నాడు... విషయాన్ని ప్రభుత్వానికి విన్నవించాడు... స్పందించిన ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సుమారు110 కోట్ల రూపాయల నిధులను మంజూరి చేశారు. వాటితో మిర్యాలగూడ పట్టణంలో విపరీతమైన రద్దీ ఉన్నచోట నాలుగు ఫ్లైఓవర్లు ఏర్పాటు చేసేందుకు, వేములపల్లి మండల కేంద్రంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి, దామరచర్ల, మాడుగుల పల్లి మండలాలలో డ్రైనేజీలు, సర్వీస్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసేందుకు బుధవారం ఆర్ అండ్ బి శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డి, రోడ్డు నిర్మాణ సంస్థ రాంకీ అధికారులు, మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, ఆర్డీవో జి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ లతో కలిసి కుక్కడం నుండి వాడపల్లి వరకు హైవేను పరిశీలించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్, నందిపాడు బైపాస్, చింతపల్లి బైపాస్, ఈదులగూడ బైపాస్ ల వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. వాటి నిర్మాణానికి సంబంధించిన ఎస్టిమేషన్లను సిద్ధం చేశారు.ఆయా చోట్ల నిర్మాణాల కోసం ప్రత్యేక భూసేకరణ చేయాల్సిన అవసరం కూడా లేదని, గతంలోనే సేకరించిన భూమి ఉందని, ఒకవేళ అవసరమైన 20 30 మీటర్లు సేకరిస్తే సరిపోతుంది అని తెలిపారు. ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపామని, శాఖా పరమైన అనుమతులు వచ్చిన వెంటనే ఫ్లైఓవర్ పనులు ప్రారంభిస్తామన్నారు. తక్కువ వ్యవధిలోనే, అత్యంత నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని బి ఎల్ ఆర్ అన్నారు. ఆర్డిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కోసం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ప్రత్యేక చొరవ చూపటం అభినందనీయమన్నారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ట్రాఫిక్ హెవీగా పెరిగిందని, ప్రమాదాలు జరిగిన చోట గూగుల్ మ్యాపింగ్ చేసి, నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రమాదాలకు మరో ముఖ్య కారణం మైనర్లు వాహనాలు నడపటం, మద్యం మత్తులో వాహనాలు నడపటం, ఓవర్ స్పీడ్ లే కారణమని అన్నారు. వాటిని కట్టడి చేసేందుకు నిరంతరం తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి స్పీడ్ గన్ ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు,ఆర్ అండ్ బి ఇ ఇ ఖాజన్ గౌడ్,డి ఇ గణేష్,ఏ ఈ రాంబాబు,నామ్ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## అసదుద్దీన్ ఓవైసీ ఎంపీ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలి

కొండమల్లేపల్లి,జూన్ 26, ప్రజాజ్యోతి: హైదరాబాద్ లోక్ సభ సభ్యుడు ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ ఢిల్లీలోని లోక్ సభలో సభ్యునిగా ప్రమాణం చేసిన సమయంలో జై పాలస్తీనా అని సంభోదించడం రాజ్యాంగం విరుద్ధం,భారత దేశంలో పుట్టి భారత దేశ పౌరుల చేత ఉన్నతమైన లోక్ సభ సభ్యునిగా ఎన్నుకోబడి విధేశీ విధేయత చూపెట్టడం రాజ్యాంగ విరుద్ధం అని భారతీయ జనతా యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్ అన్నారు. డా బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ( ఆర్టికల్ 102 క్లాజ్ డి లో) ప్రకారంగా ఎవరైనా భారత దేశ పౌరుడుగా ఉంటూ భారతదేశ చట్టసభలో సభ్యత్వం కలిగిన వారు ఏ సమయంలోనైనా విదేశీ విధేయత ఉన్నట్టు కనబరిచినా లేదా కట్టుబడి ఉన్నట్టు ప్రకటించినా కూడా అతని సభ్యత్వం రద్దు కాబడును అని ఉంది అని భరత్ కుమార్ తెలిపారు. కావున ఒక లోక్ సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయు సమయంలో తోటి సహచర సభ్యులు అందరి ముందు విదేశీ విధేయత ప్రకటించినందున ఓవైసీ ని వెంటనే లోకసభ సభ్యునిగా రద్దు చేయాలని భరత్ డిమాండ్ చేసారు.



## 'ప్రజా జ్యోతి' కథనానికి స్పందించిన కలెక్టర్

తుంగతుర్తి జూన్ 26 (ప్రజా జ్యోతి) ప్రభుత్వానికి,ప్రజలకు అనుసంధానంగా ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం మీడియా సమాజంలో ప్రత్యేకమైన పాత్ర పోషిస్తుంది. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు పత్రికలు, మీడియా ద్వారానే సమాచారం అందించడం జరుగుతుంది. పత్రిక ద్వారా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం తద్వారా సమస్య పరిష్కరించబడుతున్నాయి. అందులో భాగంగానే మంగళవారం ప్రజా జ్యోతి దినపత్రికలో వచ్చిన చదువు కోసం ఆ చిన్నారుల అవస్థలు.. నిత్యం బురదతో సాహసం అనే కథనంతో జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా ట్రైబల్ అభివృద్ధి అధికారి శంకర్ ను మండల కేంద్రంలోని గిరిజన వసతి గృహాన్ని పరిశీలించవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం వసతి



గృహాన్ని వార్డెన్ సాయిరాం తో కలిసి పరిశీలించిన జిల్లా అధికారి శంకర్ ఇక్కడి పరిస్థితులను కలెక్టర్ కు నివేదించి త్వరలో సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సమస్యను ప్రచురించిన ప్రజా జ్యోతి దినపత్రిక కు, కథనానికి వెంటనే స్పందించిన కలెక్టర్ కు విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు

– జిల్లా ఎస్పీ సింధు శర్మ







**కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి ప్రతినిధి జూన్ 26.** యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని సందీపని జూనియర్ కళాశాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ఎస్పీ సింధు శర్మ జండా ఊపి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుంచి ర్యాలీ నిజాంసాగర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ కు అలవాటు పడితే విద్యార్థులకు భవిష్యత్తు ఉండదని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాలు స్వీకరించిన, రవాణా చేసిన, విక్రయాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా వారిపై తల్లిదండ్రులు, అధ్యాపకులు దృష్టి సారించాలని చెప్పారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. మదకద్రవ్యాలను నియంత్రణ, వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. మదకద్రవ్యాలు భవిష్యత్తులో వినియోగించబోమని అధికారులు, విద్యార్థులు ఫ్లెక్సీ పై సంతకాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా,శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ అధికారి బావయ్య మదకద్రవ్యాలను భవిష్యత్తులో వినియోగించబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వర్, సిఐలు చంద్రశేఖర్ రెడ్డి, రామన్, మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, సుమన్, ఎక్సైజ్, ఐసిడిఎస్ అధికారులు, ఎస్సైలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కనీస సౌకర్యాలు లేని అంగన్వాడీ కేంద్రాలు!





**గాంధారి మండలం ప్రజా జ్యోతి జూన్ 26** దేశంలో ఏకీకృత శిశు అభివృద్ధి సేవల పథకాన్ని 1975 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ఈ పథకం ముఖ్య ఉద్దేశం గిరిజన, దళితులు, నగరంలోని మురికివాడలో మరియు కొండ ప్రాంతాలకు సరియైన సౌకర్యాలు లేక కూలీనాలీతో జీవనం కోన సాగించే ప్రజలకు పౌష్టికమైన ఆహారంతో పాటు, ఎలిమెంటరీ స్థాయిలో పిల్లలకు ఆటపాటలతో అక్షరాలను నేర్పడానికి ఈ అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. కానీ దేశంలో అంగన్వాడీ కేంద్రాలు ప్రారంభమై 50 సంవత్సరాలు అవుతున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు ప్రభుత్వాల వైఖరి ఉంది. ప్రభుత్వ పథకాలు అన్నింటిలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ పథకం ఆరోగ్యానికి పునాది లాంటిది. ఇంతవరకు బాగానే ఉంది. గ్రామీణ, తాండ మరియు ఆవాస ప్రాంతాలలో సరియైన కూడు, గూడు సౌకర్యాలు లేక దగ్గరలోని అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి (గర్భిణీలు, బాలింతలు, మరియు పిల్లలు) ఒక పూట పౌష్టికమైన ఆహారం తినడానికి వెళితే అక్కడ సౌకర్యాలు లేవు. జిల్లా కేంద్రానికి వస్తే కామారెడ్డి జిల్లాలో మొత్తం 1193 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. దాదాపు 5 ప్రాజెక్టులు అందులో ఎల్లారెడ్డి ప్రాజెక్టులో మొత్తం 276 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు ఆయాలు లేక ఆహార పౌష్టికమైన ఆహారానికి మరియు పూర్వ ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారు. మండలంలో మొత్తం మూడు సెక్టార్లు 83 అంగన్వాడీ కేంద్రాలు ఈ కేంద్రాలు, వివిధ ఆకారాలలో అనగా రేకులు, పాత ఇండ్లు, పాత మోడల్ అంగన్వాడి కేంద్రాలు మరియు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ఐసిడిఎస్ మరియు ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాలు కూడా కొన్ని ప్రాంతాలలో అసంపూర్తిగా ఉన్నాయి. వీటి గురించి తెలుసుకుంటే చెప్పే నాధులే లేరు. ఇక కొన్ని ప్రాంతాలలో అయితే స్థలాలు లేకుండా, కొన్ని గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో మరియు కొన్ని ప్రాంతాలలో సొంత ఇండ్లలో కేంద్రాలను నడిపిస్తున్న ట్టు సమాచారం. ఇలా మనం ఒక ఐసిడిఎస్ వ్యవస్థ గురించి తెలుసుకుంటున్నప్పుడు వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా కేంద్రాలను అంగన్వాడీ టీచర్లు తమ తమ బాధ్యతగా కాలాన్ని గడుపుతున్నారు. నాగ్లూర్, బావన్ సింగ్, నౌషిరామ్, కాటేవాడి కర్ణం గడ్డ మరియు గుర్జాల్ తాండాలలో ఇలా చెప్పుకుంటూ పోతే ఒక గాంధారిలోనే మొత్తం 83 కేంద్రాలు ఉంటే 42 కేంద్రాలు రేకుల షెడ్డు కిరాయి ఇండ్లలో నడుస్తున్నాయి. గర్భిణీలు బాలింతలకు ఎలాంటి బల్లాలు కానీ కుర్చీలు కానీ లేవు. ఇంట్లో వసతులు లేక కేంద్రానికి వస్తే అక్కడ కూడా సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. వీటిని పరిష్కరించడానికి అధికారులు నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కనీసం 15 నుండి 35 మంది పిల్లలు ఉంటారు. కానీ అక్కడ ఆట స్థలాలు, ఆట సామాగ్రి లేక పిల్లలు కేంద్రాలకు రావడానికి నిరాకరిస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో పర్యవేక్షణ అధికారులు అంగన్వాడీ టీచర్లు ప్రయత్నించిన ప్రభుత్వానికి సౌకర్యాలు కల్పించే విధానంలో చీమకుట్టినట్టు కూడా లేదు. అలాగే ఈ మధ్యనే కాంగ్రెస్ ప్రభుత్వము అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభానికి చర్యలు చేపట్టింది. అల్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్ వేయించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ రాష్ట్రంలోని ప్రతి అంగన్వాడి టీచర్లకు మూడు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రాము కొనసాగిస్తున్నారు. అలాగే పిల్లలకు బోధించడానికి ప్రియదర్శిని అనే పుస్తకాన్ని మరియు పిల్లలకు దుస్తులను అందించే కార్యక్రమం కూడా చేస్తున్నామని అధికారులు తెలిపారు. పేద విద్యార్థులకు ఇలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నందుకు పిల్లల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కానీ ప్రతి అంగన్వాడీ కేంద్రానికి భవనాన్ని మంజూరు చేసి ఆట స్థలాలకు ఆట సామాగ్రిని అందించాలని కోరుకుంటున్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుంది

– జిల్లా ఎస్పీ సింధు శర్మ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూన్26** కామారెడ్డి పట్టణంలోని సందీపని జూనియర్ కళాశాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ఎస్పీ సింధు శర్మ జండా ఊపి ప్రారంభించారు. కొత్త బస్టాండ్ నుంచి ర్యాలీ నిజాంసాగర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థులు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ కు అలవాటు పడితే విద్యార్థులకు భవిష్యత్తు ఉండదని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాలు స్వీకరించిన, రవాణా చేసిన, విక్రయాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా వారిపై తల్లిదండ్రులు, అధ్యాపకులు దృష్టి సారించాలని చెప్పారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. మదకద్రవ్యాలను నియంత్రణ, వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. మదకద్రవ్యాలు భవిష్యత్తులో వినియోగించబోమని అధికారులు, విద్యార్థులు ఫ్లెక్సీ పై సంతకాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా,శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ అధికారి బావయ్య మదకద్రవ్యాలను భవిష్యత్తులో వినియోగించబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వర్, సిఐలు చంద్రశేఖర్ రెడ్డి, రామన్, మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, సుమన్, ఎక్సైజ్, ఐసిడిఎస్ అధికారులు, ఎస్సైలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వ్యవసాయంతో పాటు ఆర్థిక వృద్ధిపై దృష్టి సాధించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూన్ 26** వ్యయసాయంతో పాటు లాభదాయకమైన పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం, చేపల పెంపకం, ఆయిల్ ఫార్మ్ తోటల పెంపకం వంటి వాటిపై రైతులు దృష్టిసారించి ఆర్థిక వృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం స్థానిక కళాభారతి ఆడిటోరియం లో డెయిరీ టెక్నాలజీ కళాశాల, హైదరాబాద్ కు చెందిన జాతీయ మాంస పరిశోధన సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా ను కలెక్టర్ ప్రారంభించారు. అక్కడ పశు సంవర్ధక శాఖ, ఉద్యాన, మత్స్య శాఖ, విజయ డెయిరీ, పరిశ్రమల శాఖ, నాబార్డు తదితర సంస్థలు తమ ఉత్పత్తులు, పరికరాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను, ప్రైవేట్ విత్తనాలు, ఎరువుల కంపెనీలు, వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్ల స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రైతుల ఆదాయ వనరులను మెరుగుపరచాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా వివిధ పథకాలు అమలు చేస్తూ సబ్సిడీ అందిస్తున్నదని అన్నారు. బ్యాంకర్లు ఉదారంగా రుణాలు అందించి రైతులకు ఇతోధికంగా చేయూత నివ్వాలని కోరారు. కిసాన్ మేళ ల ద్వారా రైతులకు అధునాత వ్యవసాయంలో సూచనలు, మెళకువలు, సాంకేతిక సలహాలు, శాస్త్ర పరిశోధన ఫలాలు అందిస్తూ అవగాహన కలిగిస్తున్నదని, రైతులు వాటిని ఆకళింపు చేసుకొని సంపద పెంపొందించుకునే దిశగా ఎదగాలని కోరారు. పాల ఉత్పత్తి, పశు సంపద పెరగాలంటే నాణ్యమైన మేలుజాతి పాడిపశువుల ఎంపిక చేసుకోవాలన్నారు,. ఆడదూడలకు ఎద సూది (వీర్యం) ఇవ్వడం ద్వారా ఆడ దూడలే పుడతాయని ఇట్టి విషయమై పశు సంవర్ధక శాఖాధికారులను సంప్రదించవలసినదిగా కలెక్టర్ రైతులకు సూచించారు. జాతీయ మాంస పరిశోధన సంస్థ డైరెక్టర్ బర్బుద్దే మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో అవగాహన నిమిత్తం కిసాన్ మేళాలు నిర్వహిస్తున్నదని అన్నారు. జంతు వ్యర్థ పదార్థాల నిర్వహణ, సాంకేతికతలపై ఔత్సాహికులను ప్రోత్సహిస్తూ శిక్షణ ఇస్తున్నామన్నారు. తెలంగాణ లో మాంసానికి మంచి డిమాండ్ ఉందని, ఆ దిశగా రైతులు గొర్రెలు, కోళ్లు, చేపల పెంపకం పై దృష్టిపెట్టాలని అన్నారు. కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ శరత్ చంద్ర మాట్లాడుతూ పరిశోధనా ఫలాలు రైతు సోదరులకు అందించాలనే ఉద్దేశ్యంతో కిసాన్ మేళా ఏర్పాటు చేశామన్నారు. వివిధ శాఖల స్టాల్స్ ద్వారా ప్రేరణ కల్పిస్తున్నామని, పాలు , పాల ఉత్పత్తి ప్రాసెసింగ్ ద్వారా ఆదాయం ఎలా మెరుగు పరచుకోవాలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాస్, యెన్ ఆర్ ఏం ఐ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ బస్వారెడ్డి , జిల్లా పశు సంవర్ధకః శాఖాధికారి సింహా రావు, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, విజయ డైయిరీ డిప్యూటీ డైరెక్టర్ నంద కుమారి, కళాశాల విద్యార్థులు, , రైతులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వశక్తి లబ్దిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలి

– సెర్ప్ డీపీఎం వకుళ




**నాగిరెడ్డిపేట్, జూన్ 26(ప్రజాజ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళా శక్తి కేంద్రాలకు అర్హత గల లబ్ధిదారులను త్వతరగతిన గుర్తించి మహిళల జీవితాలలో వెలుగు నింపాలని బ్యాంకు, స్త్రీ నిధి తదితర ఆర్థిక సంస్థల ద్వారా ఋణాలు ఇప్పించి మహిళా సంఘాలకు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రతి ఒక్క వివోఏ కృషి చేయాలని సెర్ప్ డిపిఎం వకుళ అన్నారు .బుధవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో వివోఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘాల లోకోస్ డాటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేసి ప్రతి నెలా సంఘాల అకౌంటింగ్ సకాలంలో పూర్తి చేయాలని ఏపిఎం జగదీశ్ విఓఏలకు సూచించారు .ఏపిఎం జగదీశ్ మాట్లాడుతూ వివోఏ లు అందరూ అర్హత గల సంఘాలను గుర్తించి వారికి జీవనోపాదుల పెంపుదలకు గాను బ్యాంకు లింకేజీ ద్వారా ఋణాలు ఇప్పించి, మెరుగైన జీవన విధానం చేపట్టేలాగా చూడాలని వివోఏ లను ఆదేశించారు. పిఎమ్ఈజీపి పథకం ద్వారా 35 శాతం సబ్సిడీతో వివిధ వ్యాపారాలు చేయుటకు మహిళా సంఘాలలో ఆసక్తి ఉన్న సభ్యులను గుర్తించి వారికి శిక్షణ ఇప్పించి ఇట్టి జీవనోపాధి కల్పించాలని తెలిపారు స్త్రీనిధి రుణాల మొండి బకాయిలను రికవరీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని స్త్రీనిధి రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్ తెలిపారు .వివోఏ లు ఉదయం నుండి సాయంత్రం వరకు సంఘాల సభ్యులకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ప్రయోజనాలు సంఘ సభ్యులకు చేరే విధంగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బేస్త శాంత,ఎస్విఈపి ఏపీఎం రాజేందర్, సీసీలు దత్తు, నారాయణ, రమేష్, సాయిలు, రషీద్, శ్రీనివాస్ రెడ్డి, సుజాత, మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం సొసైటీలో యశోద హాస్పిటల్ సేవలు

– సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి



**కామారెడ్డి జిల్లా రామారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 26** కామారెడ్డి జిల్లా ఉమ్మడి కామారెడ్డి మండల కేంద్రంలోని అడ్లూరు ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ నందు యశోద హాస్పిటల్ సేవాస్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో జరిగినటువంటి హెల్త్ క్యాంప్ లో సుమారు 300 మంది ప్రజలు హాజరయ్యారు. ఇందులో అందరికీ బిపి, షుగర్ టెస్టులు చేయించి డాక్టర్లు వారికి సలహాలు సూచనలు చేసి మందులు ఇవ్వడం అయినది. అవసరమైన వారికి ఈసీజీ, 2డి ఈకో పరీక్షలు సుమారు 150 మందికి చేయించడమైనది. ఈ వైద్య పరీక్షలో ఆర్థోపెడిషన్, గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, డెంటిస్ట్ మరియు ల్యాబ్ టెక్నీషియన్లు అందరు కలిసి 17 మంది యశోద సిబ్బంది రావడం జరిగింది, వారితోపాటు స్థానిక ఆశా వర్కర్లు కార్యక్రమంలో పాలు పంచుకోవడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి గారు, రామారెడ్డి మండల మెడికల్ ఆఫీసర్ సురేష్ హాజరు కావడం జరిగింది. డీఈఓ, అన్ని రకాల టెస్టులు చేయించుకుని రైతుల కొరకు అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చాలా ప్రశంస నీయమని పేర్కొన్నారు. సొసైటీ చైర్మెన్ మర్రి సదాశివ రెడ్డి మాట్లాడుతూ యశోద హాస్పిటల్ వారు గ్రామాలకు వచ్చి ఇక్కడ ఉన్నటువంటి రైతులకు గుండెకు సంబంధించినటువంటి టెస్టులు చేయడం శుభపరిణామం అని, ఇది రైతులకు చాలా మేలు చేస్తుందని, ఇటువంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు భత్తుల రామ్ రెడ్డి, లక్ష్మా గౌడ్, భాస్కర్, ప్రవీణ్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సీఈవో బైరయ్య సిబ్బంది బైరేష్, గంగరాజు, నవీన్, రాజు, నబి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలు బానిస కావద్దు

**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 26 :** గ్రామీణ ప్రాంతాలలోని యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని డాక్టర్ వినయ్ కుమార్ అన్నారు. బుధవారం రెంజల్ మండలంలోని తాడిబిలోలీ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ తో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యముగా యువతి యువకులకు మాదక ద్రవ్యాలకు అలవాటుకు గురికాకుండా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణ మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాటం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమములో శ్రావణ్ కుమార్, కరిపే రవీందర్, లక్ష్మి నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు మంజుల , రాధిక , చిన్నయ్య, రామ కృష్ణ మరియు ఆశ కార్యకర్తలు ప్రజలు యువతి, యువకులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

– ధర్పల్లి సిరికొండ మండలాల సీఐ బిక్షపతి



**సిరికొండ, జూన్ 26 (ప్రజా జ్యోతి):** యువకులు చెడు వ్యసనాలకు బానిస కావద్దని, మత్తు పదార్థాలకు బానిసలు అయితే తమ జీవితాలు అగమ్య గోచరమవుతాయని ధర్పల్లి సిఐ బిక్షపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో 'డ్రగ్స్ ను తరిమికొడదాం యువతను కాపాడుదాం" అనే నినాదంతో విద్యార్థుల చేత ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... యువకులు గంజాయి, సిగరెట్, పొగాకు, డ్రగ్స్ తదితర ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తాగిన మైకంలో వాహనాలు నడిపి ఇతరులకు ప్రమాదాలు కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అదేవిధంగా కుటుంబంలో యువకులు మత్తు పదార్థాలకు బానిసలు అయితే ఆ కుటుంబమే సర్వనాశనం అవుతుందని, ఇకనైనా యువత మేలుకొని మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అవగాహన కల్పించారు. మండలంలో ఎక్కడైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, గంజాయి సేవించిన ఇతరులకు అమ్మిన చట్టరీత్యా అది నేరమని వారి పైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జి రమేష్, ఏఎస్ఐ బాల్ సింగ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత విప్లవోద్యమంలో విప్లవ శిఖరం కామ్రేడ్ డివి కృష్ణ

– ఈతరం ఇండియన్ మార్క్స్ కామ్రేడ్ డివికె

– సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) మండల నాయకుడు ఈ రమేష్



**సిరికొండ, జూన్ 26 (ప్రజా జ్యోతి):** భారత విప్లవోద్యమంలో విప్లవ శిఖరం కామ్రేడ్ డివి.కృష్ణ అని, అన్న లక్ష్యసాధనకు పూనుకోవాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మండల నాయకులు ఈ. రమేష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గడ్కోల్ గ్రామంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా మాజీ రాష్ట్ర కార్యదర్శి,అమరుడు కామ్రేడ్ దుర్గంపూడి వెంకట కృష్ణ (డివికె)అన్న 2వ, వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. డివికెభారత విప్లవోద్యమ పితామహుడని , నికార్సైన కమ్యూనిస్ట్ నాయకుడని, నిజాయితీ గల సోషలిస్ట్ యోధుడన్నారు. పిడివాదం, మార్పును చూడని ఏ మార్గం కూడా పురోగతిని సాధించవని ఆయన ఆచరణాత్మక ప్రజాపంథా మార్గంను నిర్మించిన నిర్మాణ ధీరశాలి అని ఆయన కొనియాడారు. సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ డివి. కృష్ణ అన్న అమరాత్వానికి నేటితో రెండేళ్లు నవ్వుతు విమర్శలను ఎదుర్కొని, అవమానాలను ఆత్మస్థైర్యంతో డీకొట్టిన విప్లవ దిగ్గజం డివికె అన్న రెండో వర్ధంతి. ఉద్యోగాన్ని వదిలి ఉద్యమ పథకాన్ని భుజానికెత్తుకొని విప్లవ శిఖరము అయ్యిండు అన్న. విప్లవం అంటే విందుభోజనం కాదని తన అడుగుల సవ్వడితో పల్లెల్లో ప్రజాసంఘాల నిర్మాణంకు పునాది వేసి జననేత అయ్యాడు. అతివాదం మితవాదం రెండు ప్రమాదం అని ప్రజాపంథానే తుది మార్గం అని చాటాడు. నిజామాబాద్ నుండి నిమ్మపల్లి వరకు దొరల గడీలను జనం గుత్పలతో ఉరికించిన విప్లవ పోరుకేతనం డివికె అన్న. శాస్త్రీయ మార్క్సిజం నేడు భారత విప్లవ విజయానికి అవసరం అని గుర్తించి భోధించిన గొప్ప మార్క్సిస్ట్ సిద్ధాంత వేత్త,అన్న స్మారకార్థం నిర్మించబడుతున్న స్థూపం ఆవిష్కరణ నేడు విప్లవ దిగ్గజం కామ్రేడ్ డివికె అన్నకు అరుణారుణ జోహార్లు. డివికె అన్న విప్లవ రాజకీయాలను ముందుకు తీసుకుపోవాడానికి ఎర్రసైనికుల్లా నిలబడుదాం అని అన్నారు. సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ డివిజన్, మండల నాయకులు ఆర్. దామోదర్, పి. రమ, బి. కిషోర్, జి. సాయరెడ్డి, ఎస్. కిషోర్, బి. లావణ్య, ఈ. జెమున, ఎన్. చింటు, ఎస్. రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన ఎంపీడీవో




**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 26 :** మండలంలోని దుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. బుధవారం పాఠశాలలో జరుగుతున్నటువంటి మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ ఏర్పాటు, పాఠశాలకు కావలసిన సౌకర్యాలపై నివేదికను పూర్తిస్థాయిలో తయారు చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సాయిలు, ఏఈ, పిఆర్టి మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం



**జహీరాబాద్, జూన్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )** కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వ మని ప్రతి రైతుని ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండల కేంద్రంలో నిమ్జ్ భూ బాధితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ నిమ్జ్ అనేది ఒక అద్భుత మైన ఆలోచన అని పేర్కొన్నారు. గతంలో 2018 లో కాళేశ్వరం మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు జీవో 123 రద్దు చేయాలని అసైన్డ్, పట్టా భూములకు సమానంగా నష్టపరిహారం చెల్లించాలని పోరాటం చేశామన్నారు. 201 చట్టం ప్రకారం నిమ్జ్ భూ బాధితులకు నష్టపరిహారం చెల్లించడానికి మా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నిమ్జ్ లో వివిధ పరిశ్రమలు ఏర్పాటు అయితే 3 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీతో నిర్ణీత గడువులోపు 31 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ ప్రభుత్వం చేయబోతుందన్నారు. ఝురాసంగం మండలంలోని ఎల్గోయి, న్యాల్ కల్ మండలంలోని ముంగి గ్రామా లకు చెందిన 269 మంది రైతులకు సుమారు 500 ఎకరాలకు గాను 22.75 కోట్ల రూపాయల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. నిమ్జ్ భూ బాధితులలో మిగతా రైతులకు కూడా ఆదుకో వాలని స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతోపాటు నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వాటిని మరమ్మతు చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి న్యాయ సలహాలు తీసుకొని రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిమ్జ్ లో భూములు కోల్పోతున్న రైతులు దళారు లను ఆశ్రయించవద్దని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి రైతులకు విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలు స్థాపించేందుకు ప్రతి రైతు సహకరించాలని ఆమె రైతులకు ఆమె కోరారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే నిమ్జ్ అధికారు లకు గానీ డిప్యూటీ కలెక్టర్ కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు నాగలక్ష్మి, రవీందర్ రెడ్డి , జహీరాబాద్ ఆర్డిఓ రాజు, రాష్ట్ర సినీ డెవలప్మెంట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు ఉజ్వల్ రెడ్డి, ఉగ్గెల్లి రాములన్న, మహమ్మద్ తన్వీర్, హనుమంతరావు పాటిల్,ల్ కాగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## డ్రగ్స్ నివారణలో యువత పాత్ర కీలకం




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతి పత్తి )లో బుధవారం జిల్లా నెహ్రూ యువ కేంద్ర కళాశాల ఎన్ సి సి, ఎన్.ఎస్.ఎస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ దినోత్సవ కార్యక్రమం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పి .రామ్మోహన్ మాట్లాడుతూ రోజు రోజు యువత తెలిసి తెలియక డ్రగ్స్ కు బానిసలవుతున్నారని, డ్రగ్స్ నియంత్రణ పట్ల అవగాహనా కల్పించాల్సిన భాధ్యత అందరికి పైన ఉందని తెలిపారు. డ్రగ్స్ కు అలవాటైనా యువత అటు కుటుంబానికి ఇటూ సమాజానికి హాని చేసిన వారవుతారని, కాబట్టి యువత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.కార్యక్రమం ఆనంతరం ఉపన్యాస, వ్యాస రచన పోటీలో విజేతలకు బహుమతులు అందచేశారు. ఎన్ సి సి కాడిట్లు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారులు డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మూల రంజిత్ రెడ్డి, కోర్డినేటర్ జి.కిరణ్ కుమార్ , ఎన్ సి సి అధికారి డా ఆర్. మహేందర్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు వాసం శ్రీనివాస్, డా ఎం. శ్రద్దానందం, డా పి పల్లవి, డా ఎస్ మహేందర్, డా కె రాణి, బి కృష్ణయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులుగా నాయి వేముల కుమార్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** బుధవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ధన్వంతరి నాయి బ్రాహ్మణ సేవా సంఘం,న్యూ నాయి బ్రాహ్మణ సేవా సంఘాలు నాయి వేముల కుమారన్ను సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సిద్దిపేట జిల్లాలో ఉన్న మండల నాయకులతో చర్చించిన అనంతరం జిల్లా ఎలక్షన్లు నిర్వహించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యనారాయణ, న్యూ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జనగామ సతీష్,ఆధ్వర్యంలో ఎలక్షన్లు నిర్వహించి అధ్యక్షులుగా వేముల కుమార్, ప్రధాన కార్యదర్శిగా కొకూరు స్వామి, కోశాధికారిగా కోత్వాల్ విజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లాలో గల ప్రతి మండలం నుండి ఒక్కరి చొప్పున కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వేముల కుమార్ మాట్లాడుతూతనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న జిల్లా సభ్యులు,కమిటీ సభ్యులు, జిల్లాలో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలోని నాయి బ్రాహ్మణుల సమస్యలను వెలికి తీసి నాయి బ్రాహ్మణ సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు.జిల్లాలో రెక్కాడితే గాని డొక్కాడని నాయి బ్రాహ్మణ పేద కుటుంబాలు ఉన్నాయని వారి కోసం తన వంతు సహాయం అందించడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

## భర్త ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం



**చేర్యాల ప్రజాజ్యోతి :** భర్త ప్రోత్సాహం.. తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగాం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచింది ఓ యువతి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన సరిత గౌడ్ పేద రికం ఆత్మవిశ్వాసం ముందు నిలువదని నిరూపించింది.అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలోనే కెమిస్ట్రీ విభాగంలో పిహెచ్ డి చేస్తూనే సరిత గౌడ్ 2024లో వెలువడిన నోటిఫికేషన్లో ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ)గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించింది.ఈ సందర్భంగా సరిత గౌడ్ మాట్లాడుతూ ..నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ ఉద్యోగాం సాధించడం చ్చాలా సంతోషంగా ఉందన్నారు. తన విజయం వెనుక తన భర్త డాక్టర్బందారం వెంకటేశ్వర్లు గౌడ్, తల్లిదండ్రులు అనసూర్య సత్యనారాయణ గౌడ్ ల ప్రోత్సాహం.. అన్నదమ్ముల సహకారాన్ని మరువలేనన్నారు. ఈ మేరకు తమకు పూర్తి సహకారం అందించిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లు కూతటి భాస్కర్, డాక్టర్ పి.మురళీధర్ రెడ్డి లు ఎంతో ప్రోత్సహించడం తో పాటు విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు. పేదరికాన్ని జయించి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం అభినందనీయమని పలువురు గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాం సాధించడంతో సరిత గౌడ్ ను పలువురు ఘనంగా సన్మానించారు. పేదరికంలో జన్మించినప్పటికి ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాం సాధించడం గొప్పవిషయమని తెలిపారు.

## గుండె పోటుతో రైతు మృతి

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** పొలం పనులకు వెళ్లిన రైతు గుండెపోటుతో మరణించిన సంఘటన బుధవారం దుద్దెడ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన కొంక ప్రభాకర్ (60) అనే రైతు నంగునూరు మండలం జాలపల్లి గ్రామంలోని తన వ్యవసాయ పొలానికి పనుల నిమిత్తం వెళ్ళాడు. మధ్యాహ్నం వరకు తీరికలేని పనులు చేస్తూ చెట్టు కింద సేద తీరుతుండగా ఒక్కసారిగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రభాకర్ గతంలో దుద్ధెడ చేనేత సహకార సంఘం డైరెక్టర్ గా పదవి బాధ్యతలు నిర్వర్తించాడనీ, అందరినీ ఆప్యాయంగా పలకరించే ప్రభాకర్ మృతి తీరని లోటని స్థానికులు పేర్కొన్నారు.



## కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల వెంటనే పర్మినెంట్ చేయాలి అని కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలి అని ఆలోపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా రూ.21,000/-లు వేతనాన్ని మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంట్రాక్ట్ పరిధిలో కొనసాగుతున్న వారిని పేర్మినెంట్ చేయాలని కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రహమాన్ సార్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ పే తదితర పద్దతుల్లో ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు.అని పట్టణాలలో, నగరాలలో ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షతకు గురౌతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెం. 60ని విడుదల చేసి కేటగిరీల వారీగా వేతనాలను రూ.15,600/-లు, రూ.19,600/-లు, రూ.22, 750 /- లుగా నిర్ణయించింది.

వాటిని అమలు చేయాలని అలా గే పెరిగిన నిత్యవసర ధరలతో పోలిస్తే కుటుంబాలను పోషించాలని పరిస్థితి ఏర్పడిందని వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు . పి.ఎఫ్, ఈఎ స్ఐ కల్పించాను అన్నారు అలాగే ప్రమాదాలు జరిగినప్పు డు ఇన్సూరెన్స్ సౌకర్యం 5 లక్షల రూపాయలు చెల్లించాల ని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలని కార్మికుడు మరణిస్తే దహన సంస్కారాలకు కోసం 30 వేల రూపాయలు చెల్లించాలని అలాగే కొనసాగాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు దక్షిణ పరిష్కరించి వారి న్యాయం చేకూర్చి వారి కుటుంబా లను ఆదుకోవాలని వారన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ జిల్లా కమిటీ సభ్యుడు రాళ్ల బండి భాస్కరు యూనియన్ నాయకులు రాజయ్య మహేష్ రాజు బాలవ సంతోష్ పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చిన యువకులు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక:** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి నుంచి దుద్దెడకు వెళ్ళే మార్గంలో హైద్రాబాద్ సృజల స్రవంతి అండర్ గ్రౌండ్ వాటర్ పైప్ లైన్ కాలువ పక్కన అదనపు కాలువ నిర్మాణం కోసం రోడ్డుకు అడ్డంగా కాలువ పనులు చేపట్టారు. ఇటివల కురిసిన వర్షాలకు మట్టి కుంగి రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఆ గుంతల వల్ల రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు గాయాల పాలవుతున్నారు. ఇటీవల బైక్ ప్రయాణిస్తున్న భార్య భర్తలు కూడా అదే గుంతలో పడటంతో తీవ్ర గాయాల పాలయ్యారు. ఆ ప్రమాద గుంతను గ్రామ యువకులు( చిల్ గ్యాంగ్) గుర్తించి బుదవారం మట్టి పోసి గుంతను పూడ్చారు. దీంతో యువకులను గ్రామ ప్రజలు, స్థానికులు ప్రశంసించారు.

## దళిత బాలుడిపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి

- జాతీయ ఎస్సీ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్, బాలల హక్కుల కమిషన్ లలో డిబిఎఫ్ పిర్యాదు.



**రాయపోల్ జూన్ 26 (ప్రజా జ్యోతి)** దానిమ్మ పండ్లు తెంపుకున్న దళిత బాలుడి పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ డిమాండ్ చెసింది. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కెసారం గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలుడు యాదగిరి అదే గ్రామానికి చెందిన మదుసూదన్ రెడ్డి ఇంటి ముందు వున్న దానిమ్మ చెట్టుకు దానిమ్మ పండు తెంపుకోవడాన్ని జీర్ణించుకొలేక బాలుడిని పట్టుకొని తాళ్ళతో కట్టెసి హిసించారన్నారు. ఈ సంఘటన పై బుధవారం నాడు డిబిఎఫ్ జాతీయ ఎస్సీ కమిషన్ ,రాష్ట్ర ఎస్సీ,ఎస్టి కమిషన్ ,బాలల హక్కుల కమిషన్ లలో పిర్యాదు చెసింది. బాధిత కుటుంబం వంద కు పొన్ చెసిన పొలీసులు స్పందంచలేదన్నారు.అదివారం నాడు పిర్యాదు చెసిన పొలీసులు కేసు నమొదు చెయకుండా నిర్లక్ష్యం వహించడం సిగ్గుచెటన్నారు.దళిత సంఘాల ఆందోళన తో నిందితుల పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చెయక తప్పలెదన్నారు.నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాలల కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ లు కుటుంబాన్ని పరామర్శించి నిందితులకు శిక్ష పడెలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,రాష్ట్ర కార్యదర్శి పులి కల్పనలు పాల్గొన్నారు.

## వర్షాల కోసం మహా శివునికి జలాభిషేకాలు



**రాయపోల్ జూన్ 26 (ప్రజా జ్యోతి):** వర్షాలు సకాలంలో కురువాలని కోరుతూ శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రజ్ఞాపూర్ లోని పార్థివేశ్వర స్వామి దేవాలయంలో మహాశివునికి పంచామృత అభిషేకాలు, జలాభిషేకాలు ఘనంగా నిర్వహించి ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని పఠిస్తు మహాశివుణ్ణి వేడుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ వర్షాలు సంమృద్ధిగా కురిస్తేనే పాడిపంటలు బాగా పడుతాయని. తద్వారా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ. అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా ఆస్థవ్యస్తంగా మారుతుందన్నాడు. అందుకే వర్షాలు కురిషి రైతు చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు తుమ్మ శ్రీనివాస్, అంరాది రమేష్, మెతుకు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతాప్ రెడ్డి ఆక్రమించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



**చేర్యాల జూన్ 26( ప్రజాజ్యోతి):** మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించిన ప్రభుత్వ భూధాన్ సీలింగ్ భూములను ప్రభుత్వానికి అప్పగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరన్న లు డిమాండ్ చేశారు. బుధవారం రోజున స్థానిక షాదీఖానాలో మీడియా ప్రతినిధులతో కొంగరి వెంకట్ మావో అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు . ఈ సమావేశంలో ఆముదాల మల్లారెడ్డి, అందే బీరన్న గారలు మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాపరెడ్డి చేర్యాల ప్రాంతంలో సాధారణ సన్నా చిన్న కారు రైతులకు భూములు అమ్ముకోవద్దు భవిష్యత్తులో అత్యధికమైన ధర పలుకుతుందని హితవు పలుకుతూనే మన చేర్యాల ప్రాంతంలో వందల ఎకరాలు భూములను రైతులకు మాయమాటలు చెప్పి తన పేరున తన కుటుంబ సభ్యుల పేరున పట్టాలు చేయించుకున్నాడని ఇందులో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ సీలింగు, భూదానుభూములను సైతం తన ఆధీనంలో ఉంచుకొని రైతుల ను అదిరించి బెదిరించి మాయమాటలు చెప్పి ఈ భూములను రెవెన్యూ అధికారులను సబ్ రిజిస్టర్ అధికారులను ప్రలోభ పెట్టి రికార్డులు మార్పించి పట్టా భూములుగా మార్చుకోవడం జరిగిందని ఇందుకు ఉదాహరణగా చేర్యాల పట్టణ శివారుకు సంబంధించి 1030 సర్వే నంబర్లో 7 ఎకరాల ఒక గుంట భూధాన్ సీలింగ్ భూమిని ఆక్రమించుకున్నాడని ఆక్రమించుకోవడమే కాకుండా స్థానిక అధికారులను లోబర్చుకొని తన ఇష్టారాజ్యంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని భూదాన్ సీలింగ్ భూమిని పట్టా భూమిగా మార్చుకున్న ఘనుడు కొమ్మూరి ప్రతాప రెడ్డి గారిని, అదే విధంగా ముస్త్యాల, రేబర్తి, లద్నూరు బంజారా గ్రామాల శివారులలో భూములను ఆక్రమించాడని, మరియు చేర్యాల పట్టణంలో 984, 985, 987 సర్వే నంబర్లలో నిబంధనలను తుంగలో తొక్కి వెంచర్ చేసి ప్రజల అవసరాలకు గుడి బడి ఆటస్థలాలకు మున్సిపాలిటీకి ఏమాత్రం భూమిని వదిలిపెట్టకుండా ప్లాట్లు చేసి అమ్ముకోవడం జరిగిందని ఈ సర్వే నంబర్లలో తన పెట్రోల్ పంపు పక్కన ఖాళీగా ఉన్న భూమిని వెంటనే చేర్యాల మున్సిపాలిటీకి అప్పగించాలని ఈ భూమిని ఇతరులకు అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నాడని దీనిని చేర్యాల మున్సిపాలిటీ అధికారులు నిలుపుదల చేయాలని ఇందులో ఎలాంటి పర్మిషన్లు ఇవ్వకుండా చూడాలని బీడీ కాలిని, వావిళ్ళ వంపు సమీపంలో 1030 సర్వే నంబర్లు ఏడెకరాల ఒక గుంట భూదాన్ సీలింగ్ భూమిని భూదాన్ సీలింగ్ నిబంధనలకు విరుద్ధంగా పట్టా చేయించుకొని అనుభవిస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డి ఈ భూమికి పట్టాదారుగా అర్హత లేదని, ఈ భూములను ఇతనే స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించాలని లేనిపక్షంలో రెవెన్యూ అధికారులు ఈ భూముల రికార్డుల నుండి ఇతని పేరును తొలగించి వెంటనే ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని కోరడం జరిగింది లేనిపక్షంలో చేర్యాల ప్రాంత సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఇతర పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆక్రమించిన భూములపై నిజనిర్ధారణ కమిటీ ద్వారా పరిశీలన చేయించి ఈ భూములను ప్రభుత్వ, ప్రజా అవసరాలకు ఉపయోగించుకునే విధంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ టౌన్ కార్యదర్శి పోలోజ్ కుమార స్వామి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, టౌన్ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు సిపిఎం టౌన్ కమిటీ మండల కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి, ముస్త్యాల ప్రభాకర్ పోలోజు శ్రీహరి, రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఎర్ర బాస్ అశోక్, ఆముదాల రంజిత్ రెడ్డి, దర్శనం రమేష్, ఎన్ కనకయ్య, స్వర్గం శ్రీకాంత్, గర్నపెల్లి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం

**చేర్యాల ప్రజాజ్యోతి :** మారకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సతీష్, ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు ఉపన్యాసము, పెయింటింగ్, గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు అందజేశారు . ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కళాశాల పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ దామోదర్, మద్దూర్ ఎస్ఐ యూనస్ అహ్మద్ అలీ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది పోలీస్ సిబ్బంది వివిధ స్కూళ్లు కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అని సిద్దిపేట పోలీసు కమిషనర్ అనురాధ అన్నారు. అంతర్జాతీయ డ్రగ్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి పట్టణంలోని నూతన బస్టాండ్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు అనే అంశంపై పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమావేశంలో సీపీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. అంతకుముందు పోలీసు కమిషనర్ కార్యాలయంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి, వారిచే ప్రతిజ్ఞ చేయించారు. పట్టణంలోని అంబిటస్ పాఠశాల విద్యార్థిని ఆర్.వర్షశ్రీ వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో నిలిచినందుకు సీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంధర్భంగా సీపీ మాట్లాడుతూ..ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు గమనిస్తుండాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల మానసిక స్థితి కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. మాదక ద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని, డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు, మండలాలలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీ మధు, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, సీఐలు విద్యాసాగర్ , లక్ష్మీబాబు, ఉపేందర్, రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి, పోలీసు, భరోసా సెంటర్ సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి పరీక్ష.

–ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ రోహిత్.

నవబుపేట్ జూన్ 26 ( ప్రజా జ్యోతి) నవబుపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ఉచిత కంటి పరీక్షలు చేయబడతాయని వైద్యాధికారి రోహిత్ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాదుకు చెందిన శ్రీ కంచి




కామకోటి మెడికల్ ట్రస్ట్ శంకర కంటి ఆసుపత్రి వారు ఈరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలకి, పెద్దలకు, వృద్ధులకు,కూడా కంటి పరీక్ష చేయడం జరుగుతుందని తెలిపారు. కంటి లోపం(శుక్లాం)ఉన్నవారికి మరియు కంటి లోపల అద్దం (ఐఓఎల్) అమర్చి ఆపరేషన్ కూడా చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు ఈ శంకర్ ఆస్పత్రికి సంబంధించి ఎవరైనా కంటి పరీక్షలు చేయించుకొని ఉంటే వారు కూడా హాజరై ఈ యొక్క శిబిరంలో ఉచిత కంటి పరీక్ష చేయించుకోవచ్చు అని అన్నారు. కంటి పరీక్షలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే ఉచితంగానే వారి ఆసుపత్రికి తీసుకువెళ్లి అన్ని పరీక్షలు జరిపించి ఆపరేషన్ కూడా ఉచితంగానే నిర్వహించడం జరుగుతుందన్నారు ఆసక్తి కలిగిన కంటి సమస్య ఉన్న వారందరూ పాల్గొని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జిల్లాలో రక్తహీనతను తొలగించేందుకు ఐరన్ టాబ్లెట్స్ అందజేయాలి

**- సంబంధిత శాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి,జూన్ 26(ప్రజా జ్యోతి): జిల్లా లో రక్త హీనతను సమూలంగా తీసివేయుటకు ప్రతి ఒక్కరికి ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్ ను వేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారము కలెక్ట్రేట్ కార్యాలయం లో కలెక్టర్ చాంబర్ నందు జిల్లా ఆరోగ్య విద్యా శాఖా అధికారి, విద్యా శాఖా అధికారి, సంక్షేమ శాఖ





అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడారు. జిల్లా లో 75 శాతం మంది పిల్లలు రక్త హీనతతో బాధ పడుతున్నారని, జిల్లా లో 1062 స్కూల్స్ లో 11- 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అందిరికి అన్ని శాఖ ల సమన్వయము తో ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ప్రతి గురువారము వేయాలని, ప్రతి స్కూల్ లో రిజిష్టర్ లో పేర్లు రాసి ఉదయం బ్రేక్ ఫాస్ట్ అయి న తర్వాత ఈ ట్యాబ్ లెట్స్ ను వేయాలని అన్నారు, వైద్య ఆరోగ్య శాఖ నుండి ఏ ఎన్ ఏం లు ఆశా వర్కర్ల సిబ్బంది ని ఏర్పాటు చేసి పి హెచ్ సి అధికారి మానిటర్ చేస్తూ ప్రతి స్కూల్ కు వెళ్లి ట్యాబ్ లెట్స్ ను వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 5 -11 వయస్సు పిల్లలకు 45 ఎం జి , 11 -19 వయస్సు వారికీ 60 ఎం జి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ రిజిస్టర్ లో పేర్లు రాసి ముందు రోజు రాని వారికీ మరుసటి రోజు వేయాలని, ఎస్సి, ఎస్ టి, మైనార్టీ, ఇంటర్మీడియట్ అధికారుల సమన్వయము తో చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పల్వన్ కుమార్. జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎస్సి వెల్ఫేర్ మల్లేశం, డి వై ఎస్ ఓ హనుమంతు రావు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులతోనే గ్రామాల అభివృద్ధి..!

రోడ్డు విస్తరణ పనులకు అందరూ సహకరించాలి
షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, జూన్ 26 (ప్రజాజ్యోతి): రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని షాద్నగర్ ఎమ్మెల్యే





వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కొత్తూర్ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ ఏర్పాటు కోసం పైపులు వేయడానికి దుకాణదారులు, వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. రోడ్డు విస్తరణ జరిగితే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రోడ్డు విస్తరణ పనులకు అందరి సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ గౌడ్, మాజీ సర్పంచ్లు సుదర్శన్ గౌడ్, జగన్, దామోదర్ ముదిరాజ్, హరినాథ్ రెడ్డి, గోపాల్, చిలకమర్రి నరసింహ, రాజు, జంగ నరసింహ, తుప్పర రవి, మహేష్ గౌడ్, సురేందర్, గోవింద్ నాయక్, జనార్దన్ చారి, బాలరాజు, నరసింహ, హేమంత్, జగదీష్, తేజ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఉపాధ్యాయుడు ఉంటే మా పిల్లలను బడికి పంపించం!

–పాఠ్య పుస్తకాలు రాకపోయే పంతులు బోధించకపాయే
–ఉన్నతాధికారుల లోపంతో ప్రైవేటు వ్యక్తులచే బోధన

తాండూర్ జూన్ 26 ప్రజా జ్యోతి : అనారోగ్యం కారణంగా ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు పక్షం రోజులుగా సెలవు పై వెళ్లిన్నట్లు సమాచారం. దీంతో మల్కాపూర్ ఉన్నత




పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులచే సర్దుబాటు చేస్తున్నట్లు మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్ వెల్లడించారు. అయితే బుధవారం రోజు మాత్రం విధులు నిర్వహిస్తున్న ఓ ప్రైవేటు ఉపాధ్యాయుడు దర్శనమిచ్చాడు. సార్ మీరెవరు అని ప్రశ్నించిన విలేఖరికి తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న ఆ ఉపాధ్యాయుడిచ్చిన సమాధానం విద్యాశాఖలో పనిచేస్తున్న ఓ సిఆర్ పి చెప్పడంతో ఈ పాఠశాలలో బోధన సిబ్బందిగా ఉన్నానని చెప్పుకొచ్చాడు . అక్కడ గమనించిన గిరిజన తండాకు చెందిన యంపిటిసి సీతాబాయ్ ,మరికొందరు విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడికి చేరుకొని మా పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్న ఆ ఉపాధ్యాయుడు నారాయణ రెడ్డి మాకొద్దు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్థులకు మంచి బోధనతో పాటు మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ఇవన్నీ మర్చిపోయిన విద్యాశాఖ నిర్లక్ష్య



ధోరణిని అవలంబించింది. పక్షం రోజులుగా ఆ పాఠశాల సమీపంలో కొనసాగుతున్న వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు గుండ్లమడుగు తాండాలో గల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించారు. తాజాగా బుధవారం రోజు మాత్రం ఓ ప్రైవేటు వ్యక్తి ఆ పాఠశాలలో విద్యార్థులకు బోధన చేస్తున్నట్లు దర్శనమిచ్చాడు.

**పాఠశాలకు పూర్తిస్థాయి ఉపాధ్యాయుడిని నియమిస్తాం**

మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ కొనసాగడంతో పూర్తిస్థాయిలో ఖాళీగా ఏర్పడిన ఆ పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమిచ్చేంత వరకు సర్దుబాటులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులను ఆ పాఠశాల బోధన సిబ్బందిగా పంపిస్తున్నామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి, విద్యా హక్కు చట్టం అమల్లో తేవాలి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్
బంద్ విజయవంతం – ఏబీవీపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ హరీష్ రావు

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యాసంస్థల బంద్ కి పిలుపు ఇచ్చారు . %ూదీపూ% రాష్ట్ర శాఖ పిలుపు




మేరకు బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో స్కూల్స్ బంద్ చేసి రోడ్డుమీద విద్యార్థులతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కన్వీనర్ హరీష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతా ఉన్న విద్యారంగ సమస్యలు మారడం లేదు. గత ప్రభుత్వం లో ఉన్నటువంటి సమస్యలే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా రావడం సిగ్గుచేటు ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం విద్యార్థి పరిషత్ నుండి అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరొకవైపు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న వైనం ఇవేవీ పట్టించుకోనటువంటి ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు తలుపుకోవడం సిగ్గుచేటని అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకుంటామంటూ, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టడంలో మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ రోజు పాఠశాల బంద్ కు ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో నరేష్, జ్ఞానేంద్ర, మెక్కం నిఖిల్ , పవన్, తదితర ఏబీవీపీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ బారిన పడితే జీవితం నాశనమే

–తాండూర్ లో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం
–లక్ష్యాన్ని చేరుకునేందుకు మంచి మార్గాన్ని ఎంచుకోవాలి –తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి

తాండూర్ జూన్ 26 ప్రజా జ్యోతి :- యువత మత్తు పదార్థాల(డ్రగ్స్) కు బానిసలుగా మారితే జీవితం నాశనం అవుతుందని తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి యువతకు సూచించారు. బుధవారం రోజు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల



వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ సీఐ సంతోష్ కుమార్ నేతృత్వంలో తాండూర్ పట్టణంలోని పురవీధులలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత అత్యధికంగా డ్రగ్స్ బారినపడిన వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని హెచ్చరించారు. అటవీ ప్రాంతాలలో కొందరు అవగాహన లోపంతో గంజాయి సాగు చేసి విక్రాయించడంతో డ్రగ్స్ తయారీకి ఉపయోగిస్తున్న వ్యక్తులు అత్యధికంగా డబ్బులు సంపాదించవచ్చని భ్రమలో పడి పోతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా మాదకద్రవ్యలను విక్రయించిన వాడిన కటకటల వెనక్కి వెళ్ళక తప్పదని హెచ్చరించారు. విద్యార్థులు చదువులో రాణిస్తూ ఆటపాటలతో పాటు ఒక లక్ష్యాన్ని చేరుకునేందుకు పట్టుదలతో చదువుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని




నాశనం చేసే డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్తలు పడాలన్నారు. తెలియకుండానే మత్తు పదార్థాలకు బానిసలై కుటుంబంలోని తల్లిదండ్రులకు సైతం వ్యతిరేకంగా మారుతున్నారన్నారు.

పెద్దల సూచనలను పాటిస్తూ విద్య బోధన అందిస్తున్న అధ్యాపకుల సలహాలతో ముందుకు వెళ్లాలన్నారు. అనవసరంగా తప్పుదారిన వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్సైలు పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ప్రజలకు మరింత చేరువలో మెరుగైన సేవలు

– జెడ్పి కార్యాలయాన్ని ప్రారంభించిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 26(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా ప్రజలకు అధికారులు చేరువలో ఉండి మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో జిల్లా పరిషత్ కార్యాలయం ను అందుబాటులోకి తీసుకు రావడం



జరిగిందని తెలంగాణా రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారము జిల్లా లో మూడున్నర ఎకరాలలో నిర్మించిన జిల్లా పరిషత్ భవనాన్ని జడ్ పి చైర్మెన్ సునితా మహేందర్ రెడ్డి, ,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ,ఎం ఎల్ సి మహేందర్ రెడ్డి, తాండూర్ ఏం ఎల్ ఎ మనోహర్ రెడ్డి, చేవెళ్ళ ఏం ఎల్ ఏ యాదయ్య మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్ లతో కలిసి వేద పండితుల మంత్రోచ్చారణ లతో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా లో 5 కోట్ల బడ్జెట్ తో ఆధునిక సౌకర్యాలతో గ్రామీణ ,పట్టన ప్రజలకు మరింత చేరువలో సేవలను అందించేలా జిల్లా పరిషత్ కార్యాలయం అందుబాటులోకి తేవడం జరిగిందని,రాష్ట్రం లో మొట్ట మొదటిసారిగా జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించుకున్నామని అన్నారు. జడ్ పి చైర్మెన్ చొరవతో బిల్డింగ్ నిర్మాణం జరిగిందని, మిగతా బడ్జెట్ తో అసంపూర్తిగా ఉన్న బిల్డింగ్ ను పూర్తి చేసి రాష్ట్రం లోనే తల మానికంగా నిలిచే విధంగా తీర్చి దిద్దే అవకాశం తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా పేదరికం, వెనుకబడి ఉన్న ప్రాంతమని, ఎక్కడో ఉన్న మారు మూల గ్రామాలను అభివృద్ధి పథం లో తీసుకొచ్చే విదంగా చేస్తామన్నారు. జిల్లాలో ఉండే ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం కొరకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని , బ్యాంక్ ఋణం ఇప్పించడం, ఏ అసరమున్న మావంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మెన్



సునితా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోనే మొదటి సరిగా జిల్లా పరిషత్ భవనం నిర్మించుకోవడం సంతోష దాయకమని , భవన నిర్మాణం లో తోడ్పాటు నందించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా 3 కోట్ల నిధులు కలెక్టర్ చొరవతో పూర్తి స్తాయి లో భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ భవన నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా లో ఉండే 14 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు దృవీకరణ పత్రాలు అందజేస్తునట్లు గా అయన తెలిపారు. ఈ సందర్భంగా 14 మంది ట్రాన్స్ జెండర్ల కు గుర్తింపు దృవీకరణ పత్రాలు సభాపతి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జాడ్ పి సి ఇ ఓ సుదీర్ , ప్రజా ప్రతినిధులు వివిధ మండలాల జాడ్ పి టి సి లు , ఏం పి టిసి లతో పాటు వివిధ శాఖ ల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అమ్మోరు తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి..!

ఘనంగా కోట మైసమ్మ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, జూన్ 26(ప్రజాజ్యోతి) నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో కోట మైసమ్మ





తల్లి దేవాలయ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై, ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. గ్రామ దేవత ఆశీస్సులతో గ్రామంలో అంత మంచి జరగాలని, ఈ ఏడాది వర్షాలు కురిసి పంటలు పండాలని అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల మాజీ ఎంపీటీసీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జండగూడెం గోవర్ధన్ గౌడ్, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, చంద్రశేఖర్, మహేందర్, శేఖర్, కేశవులు, రవీందర్, జ్ఞానేశ్వర్. రాజగోపాల్, ఆంజనేయులు, నాగేందర్, మల్లేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ మొబిలిటీ బులెటిన్ 'ది జూన్ 2024' విడుదల

హైదరాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి) : శ్రీరామ్ మొబిలిటీ బులెటిన్ ది జూన్ 2024 ఎడిషన్ ఆటోమొబైల్, లాజిస్టిక్స్ రంగానికి సంబంధించిన తాజా స్థితిని బుధవారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ వైఎస్ చక్రవర్తి నగరంలో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో సమృద్ధిగా రుతుపవనాల సీజన్ అంచనా వేయబడినందున మేలో ట్రాక్టర్ అమ్మకాలు బాగా

SHRIRAM Finance

పెరిగాయన్నారు. పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్యకలాపాల్లో క్షీణత ఉన్నప్పటికీ వేసవి వస్తువుల డిమాండ్ తమ లాజిస్టిక్స్ నెట్వర్క్ యొక్క అచంచలమైన స్ఫూర్తిని ప్రదర్శిస్తూ తమ ట్రక్కులను కదిలేలా చేసిందని తెలిపారు. మే నెలలో వ్యవసాయ ట్రాక్టర్ల అమ్మకాల్లో చెప్పుకోదగ్గ 24 శాతం పెరుగుదల కనిపించిందన్నారు. ఇది రుతుపవనాల ముందు కొనుగోళ్ల కారణంగా బలమైన డిమాండ్ ను సూచిస్తుందన్నారు. అదే సమయంలో వాణిజ్య ట్రాక్టర్ల అమ్మకాలు 20 శాతం పెరిగి నెలవారీగా బలమైన వృద్ధిని చూపుతున్నాయన్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రాజెక్ట్, శ్రీరామ్ మొబిలిటీ బులెటిన్ వాటాదారులకు భారత ఆర్థిక వ్యవస్థ యొక్క అవలోకనాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

## మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు

బీజేపీ రాష్ట్ర శాఖ నాయకుడు సుధాకర్ శర్మ

హైదరాబాద్, జూన్ 26 (ప్రజా జ్యోతి) : యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని బీజేపీ రాష్ట్ర శాఖ సీనియర్ నాయకుడు వి.సుధాకర్ శర్మ అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పాతబస్తీ గౌలిపురాలోని జ్ఞాన భారతి మోడల్ హైస్కూల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సు, ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వి.ప్రభాకర్ రావు, టీపీసీసీ ఓబీసీ సెల్ గ్రేటర్ హైదరాబాద్ నగర ఉపాధ్యక్షులు కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్, హైకోర్టు ప్రముఖ సీనియర్ న్యాయవాది వి.రమేష్ కుమార్, పాతబస్తీ తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ శాఖ అధ్యక్షులు ఎస్.రామకృష్ణశాస్త్రి, తెలుగుదేశం పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బివై.శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని సన్మానించిన నాయిన్ చెరువు తండా గిరిజన నాయకులు

రాజాపూర్ జూన్ 26( ప్రజాజ్యోతి ): రాజాపూర్ మండలంలోని ఇదిగానిపల్లి గ్రామానికి బుధవారం విచ్చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిని నాయిన్ చెరువు





తాండాకు చెందిన పలువురు గిరిజన నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇదిగానిపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి తనయులైన రాకేష్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, రజినికాంత్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా తమ నివాసంలో కలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిని నాయిన్ చెరువు తండా కు చెందిన గిరిజన నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ను సన్మానించిన వారిలో గిరిజన నాయకులు మహేందర్ నాయక్, జె. శంకర్, కే. శంకర్, రాజు నాయక్, రాము నాయక్, సంజు నాయక్, శివ నాయక్, అరుణ్ నాయక్, నవీన్ నాయక్, రాజేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:
మాదక ద్రవ్యాల నిర్మూలన, రవాణా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గోవింద్ సెంటర్ నుంచి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి



మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం వల్ల యువత వాటికి బానిసలుగా మరి బంగారు భవిష్యత్ ను అంధకారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత కదలికలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల అమ్మకాలు, రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులను సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సందీప్, వివిధ శాఖల సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గు గనులను సింగరేణికే ఇవ్వాలి

ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:
సింగరేణిలో గనుల వేలం వద్దని, బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విఠల్ రావు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్రంతో కొట్లాడైనా సరే బొగ్గు గనులను సింగరేణికే అప్పజెప్పే విధంగా చూడాలని కోరారు. సింగరేణిలో 42 వేల మంది పర్మినెంట్ కార్మికులు,




సుమారుగా 26 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, రాష్ట్రంలో 40 గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఇప్పటికే 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాదించడం జరిగిందని గుర్తు చేశారు. మైనింగ్ నందు 134 సంవత్సరాల సుధీర్ఘ అనుభవం కలిగిన సింగరేణిని కాదని ప్రైవేటు వారికి ఇవ్వడం దుర్మార్గమని అగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో సింగరేణి గనులు ప్రైవేటీకరణ చేయమని హామీ ఇచ్చారని, వారు ఇచ్చిన మాట నిలబెట్టుకోని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి బ్లాకులు సింగరేణికే కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో సింగరేణి గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ, ఎఐటియుసి పోరాటాలు నిర్వహించనున్నారన్నారు. అనంతరం ఐటీసీ సారపాక ఫంక్షన్ హాల్ లో ఇటీవల జరిగిన ఎఐటియుసి జిల్లా మహసభల్లో ఇల్లందుకు చెందిన కె. సారయ్య, దేవరకొండ శంకర్, యండి. నజీర్ అహ్మద్, బందం నాగయ్య, దాసరి రాజారామ్ లను కార్యదర్శులుగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు జంగంపల్లి మోజేస్, బొల్లి కొమరయ్య, సూర్య ప్రకాష్, ఈర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్, ఇందనాన్ని పొదుపు చేయాలి

ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగి విద్యుత్, ఇందనాన్ని తప్పనిసరిగా పొదుపు (ఎనర్జీ కన్జర్వేషన్) చేయాలని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు.




బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగులు గాలి వెలుతురు మన ఇంటిలోకి వచ్చే విదంగా ఉదయం వేళల్లో ఇంటి కిటికీలు తెరుచి ఉంచాలని, ఎల్ఈడి ట్యూబులు, బల్బులను వాడాలని, ఎర్ర బల్బులు, ఇమ్మెర్షన్ వాటర్ హీటర్లు, మోటర్లు మొదలగు వాటి వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సూచించారు. అవసరం లేని చోట్ల లైట్లు, ఫ్యానులు, టెలివిజన్ మొదలగు వాటిని పూర్తిగా నిలిపివేయాలని, అలంకరణ దీపాలు సాధ్యమైనంతవరకు తగ్గించుకోవాలన్నారు. ఇళ్లలో 4, 5 స్టార్ రేటింగ్ ఉండే గృహోపకరణాలను మాత్రమే ఉపయోగించాలని, తరిగిపోతున్న డీజిల్, పెట్రోల్ వంటి ఇందనాలపై ఆధారపడుట తగ్గించుకొవాలని కోరారు. తద్వారా పర్యావరణ కాలుష్య, గ్లోబల్ వార్మింగ్ తగ్గించుట, అక్రమ విద్యుత్ కనెక్షన్లు నిలిపివేయుట, విద్యుత్, ఇంధన వనరులను ఆదా చేయాలని సూచించారు. కాళ్ళకు చెప్పులు వేసుకొని మాత్రమే విద్యుత్ పరికరాలను పట్టుకోవాలని, విద్యుత్ తో పనిచేసే ఇస్త్రీ పెట్టె, ఎయిర్ కూలర్, రిఫ్రిజిరేటర్, మిక్సీ మొదలగు వాటిని మూడు పిన్నులుండే ప్లగ్, సాకెట్లను వాడుతూ ఎర్త్వైర్ సరిగా అమర్చుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో లోపం వచ్చినప్పుడు ఎలక్ట్రియన్ మాత్రమే రిపేరు చేయాలని, ఇంటిలో కంపెనీ అమర్చిన వైరింగ్ మార్పులు, చేర్పులు చేయవద్దని కోరారు. విద్యుత్ తో ఆటలాడుట మన ప్రాణానికే ప్రమాదని, సింగరేణి ప్రగతికి ప్రతి ఉద్యోగి తోడ్పడాలని పేర్కొన్నారు.

## భీక్య తండాలో ఘనంగా బోనాల పండుగ

కారేపల్లి జూన్ 26 ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని అప్పయి గూడెం గ్రామ పంచాయతీ భీక్య తండా గ్రామంలో బుధవారం ఘనంగా బోనాల పండుగను జరుపుకున్నారు. గ్రామంలోని బొడ్రాయి విగ్రహానికి ,ముత్యాలమ్మ కు పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ అజ్మీరా అరుణ మాట్లాడుతూ పంచాయితీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పిల్ల,పాపలతో, పాడి పంటలతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని పేర్కొన్నారు.



# మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి ..

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎస్పీ రోహిత్ రాజ్..

కొత్తగూడెం, జూన్ 26, ప్రజాజ్యోతి:
మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినీ,విద్యార్థులు పట్టణ ప్రజలతో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదిక ద్వారా ర్యాలీలో పాల్గొన్న అందరూ మత్తు పదార్థాల రహిత సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్, ఎస్పీ లు ప్రసంగించారు. మత్తు పదార్థాల నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చత్తీస్గడ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దుగా గల మన జిల్లా మీదుగా జరుగుతున్న నిషేధిత గంజాయి రవాణాను జిల్లా పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు.కేవలం ఈ ఆరు నెలల్లోనే 5000 కేజీల నిషేధిత గంజాయిని అక్రమ రవాణా కాకుండా నిరోధించి అక్రమార్కులపై కేసులు నమోదు చేయడం జరిగిందని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 30 వేల కేజీలకు పైగా గంజాయిని తగలబెట్టడం జరిగిందని అన్నారు.గంజాయి రవాణాను నిరోధించడంలో జిల్లా పోలీసుల కృషితో తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లానే అగ్రగామిగా నిలిచిందన్నారు.ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసినా,సేవించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు. ఎంతోమంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలో ఉత్సాహంతో పాల్గొన్న యువతను చూసి ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. శక్తివంతమైన జిల్లాగా పేరుగాంచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మత్తు పదార్థాలను నివారించడంలో పోలీస్ శాఖ పాత్ర ఎంతో కీలకమని తెలియజేసారు.పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు.యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు.యువతియువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు, గురువుల చెప్పిన మాటలు విని




చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మాదకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు,మండలాలలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు,ప్రదర్శనలు,ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, జిల్లా ఉపాధి కల్పనాధికారి వేల్పుల విజేత, మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపుకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి...

### కరకట్ట ఎత్తు పెంచి, పొడిగించి, పటిష్ట పరచాలి..
### వరద ముంపు కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి..
### ఐదు గ్రామ పంచాయతీలను భద్రాచలంలో కలపాలి..
### నేడు జరగే గోదావరి వరదల సమీక్షా సమావేశంలో మంత్రులు స్పష్టమైన ప్రకటన చేయాలి..
### మచ్చా వెంకటేశ్వర్లు..

భద్రాచలం, జూన్ 26, ప్రజా జ్యోతి
గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం బృందం కరకట్ట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అయ్యింది అంటే గోదావరి వరదల సమీక్ష సమావేశాలు నిర్వహించడం ప్రభుత్వానికి అధికారులకు పరిపాటే అయినప్పటికీ రేపు కొత్తగూడెం కేంద్రంలో జిల్లా మంత్రులు పర్యటన సందర్భంగా గోదావరి వరదల సమీక్ష సమావేశం ని%ఎ%ర్వహించనున్నట్టు తెలిసింది. ఈ సమావేశంలో జిల్లా మంత్రులు గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రకటన చేయాలని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన కరకట్ట పొడిగింపు నిధులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడాన్ని అభినందిస్తూనే నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పాత కరకట్టను ఎత్తు పెంచి దాన్ని పొడిగించాలని పూర్తిస్థాయిలో రివిట్మెంట్ చేసి కరకట్టను పటిష్ట పరచాలని అన్నారు. ప్రతి సంవత్సరం కరకట్ట స్లూ ఈజ్ లు లీక్ కావడంతో పట్టణంలోకి గోదావరి నీరు రావటం తో కాలనీలు ముంపుకు గురవుతున్నాయని, మరోపక్క పట్టణంలోని డ్రైనేజీ నీటితో కొన్ని ప్రాంతాలు ముంపు గురవుతున్నాయని ఈ సమస్య ఉత్పన్నం కాకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు స్లో ఇస్ లు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసి స్లూ ఈజ్ ల వద్ద భారీ మోటార్లను ముందస్తుగానే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం వరద ముంపుకు గురవుతున్న కొత్త కాలనీ ముంపు కుటుంబాలకు గత సంవత్సరం ప్రభుత్వం, అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అవి నేటి వరకు వారికి ఇవ్వలేదని వెంటనే వారికి కేటాయించిన ఇండ్లు వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం కు పొంచి ఉన్న ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టంగా అంచనా వేయాలని, కరకట్ట పొడిగించేందుకు ఆంధ్ర భూభాగం సంబంధించిన సమస్య పరిష్కారానికి, ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు జిల్లా మంత్రులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అన్ని అంశాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేపు జరిగే గోదావరి వరద సమీక్ష సమావేశంలో జిల్లా మంత్రులు నిర్దిష్టమైన ప్రణాళికలు ప్రజల ముందు ఉంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ , సీనియర్ నాయకులు బిబిజి తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలను అరికట్టడంపై విద్యార్థినిలకు అవగాహన ఉండాలి

ఇల్లందు, జూన్ 26, ప్రజాజ్యోతి:
మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా అరికట్టడంపై విద్యార్థినిలకు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఇల్లెందు మండల న్యాయ సేవా అధికార సమితి చైర్మన్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎస్టీ గిరిజనుల ఆశ్రమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి






మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాలను తెలుసుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై విద్యార్థినులకు తెలిసిన వ్యక్తుల ద్వారా, తెలియని వ్యక్తుల ద్వారా ఏమి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థినులు మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులను అందులో ఏమి ఉన్నాయో తెలుసుకోకుండా వాటి బారిన పడకుండా జాగ్రత్త పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. ఉమా మహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, ఇల్లందు ఎస్ఐ సందీప్ కుమార్, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పద్మ, బోధన, బోధనేతర, కోర్టు, పోలీసు సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు గాలికి వదిలేసిన ప్రభుత్వం: ఏబీవీపీ

కారేపల్లి, జూన్26,ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు గాలికి వదిలేసిందని సింగరేణి మండల ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ పిలుపు నేపథ్యంలో భాగంగా బుధవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా బిజెపి, ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ స్కూల్స్ ప్రారంభమై 15 రోజులైనా పుస్తకాలు పంపిణీ చేయకపోవడం విద్యార్థుల



పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి నాయకులు కొండ అఖిల్, గడ్డం దిలీపు, బిజెపి నాయకులు తురక నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు మాకు ఇప్పించండి

### సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరంతర పోరాటం

కారేపల్లి, జూన్26,ప్రజాజ్యోతి:
భూమిలేని పేదవారికి ప్రభుత్వం సుమారు 30 సంవత్సరాల క్రితం భూమిని పట్టాదారు పాస్ పుస్తకం తో సహా అందజేస్తే కొంతమంది తమను భూముల్లో నుంచి వెళ్ళగొట్టి ఆక్రమించుకున్నారని వాపోతున్నారు. కమలాపురం గ్రామ పంచాయతీకి చెందిన గ్రామస్తులు దీనికి సంబంధించి బాధితులు సపావట్ రమేష్, నునావత్ వీరు, గుగులోతు మంగ్యా, భూక్యా లాలు, బాదావత్ బద్రు, బానోత్ బిచ్యా, భూక్య బుచ్చా, మాలోత్ మంగయ్య, బానోత్ మున్ని, వస్త్రం, బానోత్ నందరాం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఆ భూములలో నిర్మించిన ఇంటిని అడ్డుకునేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కమలాపురం పంచాయతీలోని 147 సర్వే నెంబర్ లో 18 మందికి సుమారు 5 ఎకరాల చొప్పున 1995లో ప్రభుత్వం అసైన్డ్ భూమిని అందజేసి దానికి సంబంధించిన పట్టాల సైతం ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ తర్వాత ఆ ప్రాంతంలో ఉన్న కొంతమంది గిరిజనేతరులు తమ అధికార, ధన బలంతో గిరిజనులను భూములనుంచి వెళ్ళగొట్టి ఆక్రమించుకున్నారన్నారు. అప్పటినుంచి భూములు కావాలని పోరాటం చేస్తున్నామని అన్నారు. 2013 వ సంవత్సరం నుంచి తమ చేస్తున్న పోరాటానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్నారు. అక్రమంగా భూములను స్వాధీనం చేసుకోవడమే కాకుండా వాటిని కొంతమంది గిరిజనేతరులు స్థానికంగా ఉన్న గిరిజనులకు అమ్మడం జరిగిందన్నారు. సుమారు 11 సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యకు పరిష్కారం లభించడం లేదన్నారు. తహసీల్దారులు మారుతున్న సమస్య మాత్రం అలాగే ఉందని, ప్రస్తుతం 14 మందికి పేదవారు జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ భూమి కోసం పోరాటాలు చేసి కొంతమంది కాలానుగుణంగా మృతి చెందిన సందర్భాలు ఉన్నాయన్నారు. అయినా సమస్య మాత్రం అలాగే ఉందని ఇక ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అవసరమైతే 14 మంది





కుటుంబ సభ్యులతో సహా ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనకాడ ఇది లేదని హెచ్చరించారు. కాగా భూములలో నిర్మాణం చేపడుతున్న ఇంటిని అడ్డుకోబోగా సంబంధిత యజమాని ఇది మాభూమి అంటూ మేమే ఉన్నామంటూ చెప్పడంతో కొంత వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం బాధితులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్యను పరిష్కరించే వరకు కదిలేది లేదని బైఠాయించారు. తహశీల్దార్ ఎస్. సంపత్ కుమార్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో బాధితులు శాంతించారు.

# సాయిస్ఫూర్తి లో క్యాంపస్ రిక్రూట్మెంట్ .. 18 మంది విద్యార్థులు ఎంపిక

సత్తుపల్లి జూన్26 ప్రజా జ్యోతి. ఆర్. సి.
మండల పరిధిలోని గంగారంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో గిర్నార్ సాఫ్ట్, ఆక్సిల్లోర్ సాఫ్ట్వేర్ కంపెనీ ఆధ్వర్యంలో బుధవారం క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంపస్ సెలక్షన్ కు బీటెక్ చివరి సంవత్సరం చదివే విద్యార్థులు 92 మంది హాజరైనారు. ఈ ఇంటర్వ్యూలు ప్రీ ప్లేస్మెంట్ టాక్, టెక్నికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్, కోడింగ్ స్కిల్ ఎవల్యూషన్ టెక్నికల్ హెచ్ ఆర్ లు వన్ టూ వన్ ఇంటర్వ్యూ ద్వారా 18 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని, కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ కుమారి చందన తెలిపారు. ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థులు మొత్తం ఇంజనీర్ ఎంబెడెడ్ సిస్టం, డిజైన్ ఇంజనీర్, రోబోటిక్ డిజైన్ ఇంజనీర్ ద్వారా ఎంపిక చేయటం జరిగిందన్నారు. వీరి వార్షిక వేతనం 3.5 లక్షలు ఉంటుందని 15 రోజుల్లో ట్రైనింగ్ పూర్తయిన వెంటనే ఉద్యోగంలో జాయిన్ అవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషారత్నకుమారి మాట్లాడుతూ ప్రస్తుతం పలు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు సంస్థల ప్రతిభవంతులైన విద్యార్థినీ విద్యార్థులను ఓడిసి పట్టుకునేందుకు అనుసరిస్తున్న విధానం మెంట్ డ్రైవ్ లని, ఇప్పుడు యువత ముందు ఎన్నో అవకాశాలు మరెన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయని వీటిపై సరైన అవగాహన పెంచుకొని విద్యార్థులు ఉన్నత స్థితిలో చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ విధంగా ఎంపికైన విద్యార్థులను ప్రముఖ పారిశ్రామిక వేత్త విద్యాధికులు హెటిరో ఫార్మాసిటికల్స్ కళాశాల చైర్మన్ , రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతి బండి అన్విధ, కళాశాల సెక్రటరీ %ఉ%డైరెక్టర్ దాసరి ప్రభాకర్ రెడ్డి వివిధ అధ్యాపకులు విద్యార్థు లను అభినందించారు.



# ప్రైవేటీకరణ కు సహకారం మానుకోవాలి

## యాజమాన్య వైఖరిని గుర్తింపు సంఘంగా ఖండిస్తున్నాం..: ఎఐటి యుసీ బ్రాంచ్ కార్యదర్శి రాంగోపాల్

మణుగూరు రూరల్, జూన్ 26, ప్రజాజ్యోతి : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని అధికారులు పరోక్షంగా ప్రైవేటీకరణకు అందిస్తున్న సహకారం మానుకోవాలని ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. బుధవారం పీవీకాలనీలోని కెఎల్ మహేంద్ర భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆపరేటర్లు లేరని ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని సింగరేణి ఉన్నతాధికారులకు తప్పుడు సాంకేతాలిస్తూ పరోక్షంగా ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయిస్తున్నారని ఈ విధానం సరైంది కాదన్నారు. దీనిని గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. సపోర్టింగ్ ఎక్విప్మెంట్, డోజర్స్, గ్రేడర్స్ సర్వే ఆఫ్ ఆయి ఉన్నప్పటికీ ఆన్రోల్ చూపిస్తున్నది ఎందుకని ప్రశ్నించారు. వాటి స్థానంలో కొత్త మిషన్లు తీసుకురావాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా అడుగులు వేయకుండా ఉత్పత్తి రావడంలేదు. ఆపరేటర్ల కొరత ఉందని తప్పుదోవ పట్టించడం సరైంది కాదని చెబుతున్నారని అది కేవలం కల్పితమేనన్నారు. 11క్యూబిక్ మీటర్లు షవల్స్ సరిగా పనిచేయడం లేదు. భగీరథ షవల్ మాత్రమే నాణ్యమైన పని



చేస్తోందన్నారు. 15 క్యూబిక్ మీటర్ల కేపాసిటీ వి రెండు ఉండగా, ఒక షావల్ లోడ్ తీసుకోవడానికి మొరాయిస్తోంది అలాంటి వాటిపై దృష్టి సారించి సరైన మిషన్లు, డంపర్లు, రోడ్లు అందించాల్సింది పోయి. మణుగూరుకు ఎవరూ ఆపరేటర్లు రావట్లేదని, మిషనరీ సరిగా నడవడం లేదని, ఉత్పత్తి తక్కువ వస్తోందని కల్పితాలు సృష్టిస్తూ సాకుగా చూపి పరోక్షంగా కొందరు స్థానిక అధికారులు ప్రైవేటీకరణకు ఉసిగొల్పుతున్నారన్నారు. ప్రతీ సంవత్సరం వార్షిక లక్ష్యాలను అధిగమిస్తున్నామని ఉన్నతాధికారులకు, ప్రజలకు, కార్మికులకు తప్పుడు సంకేతాలిస్తున్నారన్నారు. హాల్ రోడ్ల వైశాల్యంతో పాటు వర్క్ ప్లేస్ ఫేసింగ్, సర్వే ఆఫ్ అయిపోయిన మిషన్లతో పని చేపించడం నిలిపివేయాలి. డోజర్లు, గ్రేడర్లు లేక ఆనుకున్న స్థాయిలో ఉత్పత్తి కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాల్ రోడ్లు బాగాలేక మంచి స్థితిలో ఉన్న డంపర్లు రిపేర్లతో పాటు కార్మికులు అనారోగ్యాల బారిన వడుతున్నారు. హాల్ రోడ్లు, వర్క్ ప్లేస్, ఫేసింగ్ వైశాల్యం మంచిగా చేస్తే ఒక్కోడంపర్ కు ఒక ట్రిప్పు పెరిగినా దాదాపు రోజుకు 4వేల పైచిలుకు ఓవర్ బర్డెన్ తీసే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు వాస్తవ పరిస్థితిని వివరించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేస్తున్నాం. అధికారులు తమ వైఖరిని మార్చుకొని కార్మికులను, పై అధికారులకు తప్పుడు నివేదికలు అందించరాదని లేని ఎడల తీవ్ర ప్రతిఘటన తప్పదని

సింగరేణి కాలరి స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఎం.వి.రాంనసయ్య. అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మేకల ఈశ్వర్ జాయింట్ సెక్రెటరీ జి పుల్లారావు. ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, జి గంగాధర్ రావు, ఎస్కే సుభాని, తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత తెలంగాణ కావాలి

### ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలి

సత్తుపల్లి జూన్26 ప్రజా జ్యోతి ఆర్. సి.
నేటి ఆధునిక యుగంలో యువత మత్తు పానీయాలకు,డ్రగ్స్ కోరల్లో చిక్కుకొని కొట్టి మిట్టాడుతుంది... బుధవారం డ్రగ్స్ అంతర్జాతీయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం పై అవగాహన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అని శెట్టి రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా అనే




అంశం పైన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు స్వీకరించడం, వ్యాపారం చేసినా వారి నేరాన్ని బట్టి విధించే శిక్షల గురించి, ఆరోగ్యపరమైన సమస్యల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలను స్వీకరించడం వలన జీవితాన్ని కోల్పోయి తల్లిదండ్రులకు ఆవేదన మిగిల్చి వెళుతున్నారని, మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరు బాధ్యత గా తీసుకొని తెలంగాణ మాదకద్రవ్య సమాజంగా నిలబెట్టాలని దీనికి ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగా మండల పరిధిలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో సత్తుపల్లి సిఐ టి కిరణ్ విద్యార్థులకు అవగాహన ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100% డ్రగ్ రహిత సమాజం కావాలని యువతే ఎక్కువ బానిస అవుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల మీద కోటి ఆశలతోటి చదివిస్తూ ఉన్నత స్థాయిలో ఉంటే సంతోష్ పడాలని చూస్తుంటే కొందరు డ్రగ్స్ కి బానిసై జీవితాల్ని పాడు చేసుకుంటున్నారని, తల్లిదండ్రుల ఆశలకు నిరాశలుగా మిగిలిపోతున్నాయని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి గంగారం వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ ఊటుకూరు శేషారత్నకుమారి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయడంలో పోలీసు శాఖ కృషి ప్రశంసనీయం : కలెక్టర్ జితేష్.వి పాటిల్

### గంజాయి రవాణాను అరికట్టడంలో రాష్ట్రంలో మన జిల్లాదే కీలక పాత్ర : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 26, ప్రజాజ్యోతి: మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంచి బిర్యానీ బుధవారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులు పట్టణ ప్రజలతో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్




వరకు అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లు పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా అధికారులు మరియు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు భారీ ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదిక ద్వారా ర్యాలీలో పాల్గొన్న అందరూ మత్తు పదార్థాల రహిత సమాజం కోసం పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు.

ర్యాలీని ఉద్దేశించి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మాట్లాడుతూ... మత్తు పదార్థాల నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.చత్తీస్గడ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సరిహద్దుగా గల మన జిల్లా మీదుగా జరుగుతున్న నిషేధిత గంజాయి రవాణాను జిల్లా పోలీసులు సమర్ధవంతంగా ఎదుర్కోవడం జరుగుతుందని తెలిపారు.కేవలం ఈ ఆరు నెలల్లోనే 5000 కేజీల నిషేధిత గంజాయిని అక్రమ రవాణా కాకుండా నిరోధించి అక్రమార్కులపై కేసులు నమోదు చేయడం జరిగిందని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 30 వేల కేజీలకు పైగా గంజాయిని తగలబెట్టడం జరిగిందని అన్నారు.గంజాయి రవాణాను నిరోధించడంలో జిల్లా పోలీసుల కృషితో తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లానే అగ్రగామిగా నిలిచిందన్నారు.ఎవరైనా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేసినా,సేవించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు. ఎంతోమంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.మండుటెండను కూడా లెక్కచేయకుండా ఈ ర్యాలీలో పాల్గొని గంజాయి రహిత సమాజం కొరకు కదిలి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ




రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీలో ఉత్సాహంతో పాల్గొన్న యువతను చూసి ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.శక్తివంతమైన జిల్లాగా పేరుగాంచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మత్తు పదార్థాలను నివారించడంలో పోలీస్ శాఖ పాత్ర ఎంతో కీలకమని తెలియజేసారు.పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు.

యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. యువతియువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు మరియు గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.మాదకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.

డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా మాదకద్రవ్యాల దుర్విని యోగం,అక్రమ రవాణాకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు పట్టణాలు,మండలాలలోని పాఠశాలలు,కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు,ప్రదర్శనలు,ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

### – టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయరెడ్డి

ఖైరతాబాద్,జూన్26(ప్రజాజ్యోతి) :
తెలంగాణలో ప్రత్యేకంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే బోనాల



పండుగ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయరెడ్డి తెలిపారు. బుధవారం బోనాల పండుగను పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ రామకృష్ణ నగర్ లో అమ్మవారి ఫలహారపు బండి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బస్తివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదకరం

### – బేగంపేట్ టిటిఐ ఎసిపి జి శంకర్ రాజు

హైదరాబాద్,జూన్26(ప్రజాజ్యోతి) :
18 ఏళ్లు వారు మైనర్లు డ్రైవింగ్ చేయడం చట్టరిత్యా నేరమని, వారికి వాహనాలు ఇచ్చిన యజమానికి రూ.25వేలు జరిమానాతో పాటు 3ఏళ్ల జైలుశిక్ష తప్పదని బేగంపేట్ ట్రాఫిక్ ట్రేనింగ్ ఇన్



స్టిట్యూట్ ఎసిపి జి శంకర్ రాజు హెచ్చరించారు. బుధవారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సిబ్బంధి ఆధ్వర్యంలో సాకేత జూనియర్ కలశాలలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జి శంకర్ రాజు మాట్లాడుతూ.. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పిల్లలు ( మైనర్లు ) వాహనాలు నడపరాదని, అది చట్టరీత్య నేరమని అవగాహన కల్పించారు. ఈ సంవత్సరం 690 మంది మైనర్లకు వారి తల్లితండ్రుల సమక్షంలో టీటీఐ బేగంపేటలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. యువత సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ పోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. చాలా మంది యువత మత్తుపదార్థాలకు, మద్యానికి అలవాటుపడి వారి అమూల్యమైన భవిష్యతును కోల్పోతున్నారని తెలిపారు.కళాశాలలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేయరాదని అవి చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ చంద్రశేఖర్, జె.శ్రీధర్ రెడ్డి (చైర్మన్ ), పి.రాంచంద్రారెడ్డి (ప్రిన్సిపాల్ )150మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా 75ఏళ్ల ఐఎన్టియుసి జూబ్లీ ప్లాటినం వేడుకలు

### - వేడుకలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి

ఖైరతాబాద్,జూన్26(ప్రజాజ్యోతి) :
కార్మిక,కర్షకుల పక్షాన నిరంతరం పోరాడుతూ 75ఏళ్లు పూర్తి చేసుకున్న ఐఎన్టియుసి నాయకులకు శుభాకాంక్షలని టిపిసిసి





ప్రధాన కార్యదర్శి పి విజయరెడ్డి తెలిపారు. బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన ఐఎన్టియుసి 75సంవత్సరాల ప్లాటినం జూబ్లీ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ ఎంపీ వి హనుమంతరావు, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ మంత్రి చిన్నారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఐఎన్టియుసి నాయకులతో కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయరెడ్డి పాల్గొని ఐఎన్టియుసి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆషాడ మాసం బోనాల ఉత్సవ ఏర్పాట్లు జూలై5లోగా పూర్తి కావాలి

### - ప్రభుత్వం తరపున 28 దేవాలయాలకు పట్టు వస్త్రాల సమర్పణ

### - బోనాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలి - దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

సోమాజిగూడ,జూన్26(ప్రజాజ్యోతి) :
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న దశాబ్ది ఆషాడ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా



నిర్వహించేందుకు ఏర్పాట్లను జూలై 5లోపు పూర్తిచేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం హరిత ప్లాజాలో ఆషాడ జాతర బోనాల ఉత్సవాలు 2024కు సంబంధించి అధికారులు, దేవస్థాన కమిటీ చైర్మన్లు, సభ్యులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి జిహెచ్ఎంసి, పోలీస్, హెచ్ఎండబ్ల్యూ ఎస్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ,ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, సాంస్కృతిక శాఖ, టూరిజం, ఐ అండ్ పి ఆర్ శాఖలు, మెట్రో రైల్వే చేపట్టిన పనుల పురోగతిపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న దశాబ్ది బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు బోనాల ఉత్సవ పనులను అందరి సహకారంతో చిత్తశుద్ధితో పనిచేసి జూలై 5లోపు పూర్తి చేసి సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా గతంలో కంటే బోనాల ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించారు. బోనాల ఉత్సవాల నిర్వహణ కొరకు ప్రభుత్వం రూ.20కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా



మహిళలకు బస్సు సౌకర్యం కల్పించినందున మహిళాభక్తుల జనసంచారాన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలన్నారు

లిరాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దేవాలయాల నిర్వాహకుల భాగస్వామ్యంతో బోనాలను హైదరాబాద్ సంస్కృతి ప్రపంచానికి చాటేలా ఘనంగా బోనాలు నిర్వహించాలని అన్నారు. ప్రసాదం హైజినిక్ గా ఉండాలని, నాణ్యమైన తాగునీరు భక్తులకు అందించాలని, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలని, భక్తుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, రాష్ట్ర డిజిపి రవి గుప్తా, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, హైదరాబాద్ సిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, దేవాలయాల చైర్మన్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో తెలంగాణ ప్రతినిధిగా జితేందర్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఎటువంటి అనుమతి అవసరం లేదన్నారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం కోసం కసరత్తు మొదలైందన్నారు. త్వరలోనే ఢిల్లీలో తెలంగాణాకు కొత్త భవనం నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిలు మల్లురవి,రఘురామి రెడ్డి,బలరాం నాయక్,చామల కిరణ్ కమార్ రెడ్డి,ఎమ్మెల్యేలు వివేక్, యన్నం శ్రీనివాస్ రెడ్డి,మల్‌రెడ్డి రంగారెడ్డి, శ్రీహరి,మాజీ మంత్రి జానారెడ్డి హాజరయ్యారు.



## ట్రిపుల్ ఆర్‌కు సాగుభూములు ఇవ్వం

మొదటిపేజీ తరువాయి..

అందజేశారు. అనం తరం అక్కడి నుంచి ర్యాలీగా ఇందిరాపార్కు చౌరస్తా మీదుగా ఐవోసీ కార్యాలయం వరకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఆ తర్వాత ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. గజ్వేల్ నియోజకవర్గంలోని



చేబర్తి, నర్సన్నపేట, ఇటిక్యాల, పీర్లపల్లి, ఇప్పగూడెం, వర్గల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు ఐవోసీ కార్యాలయం ఎదుట ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ బాధితులు ఇటిక్యాల భాస్కర్, ఎల్లారెడ్డి, చేబర్తి సాయిలు, చేబర్తి బాల్‌నర్సయ్య మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ నిర్మాణంతో సాగు భూములు కోల్పోతుండడంతో రైతులకు తీరని అన్యాయం జరుగుతున్నదని, అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాలని ఉగాది పండుగ రోజున రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కలిసి విన్నవించగా మంత్రిగా సానుకూలంగా స్పందించారన్నారు. కానీ, ఇప్పుడు రెవెన్యూ అధికారులు భూసేకరణ కోసం నోటీసులు పంపుతున్నారని, మంత్రి మాటకే విలువ లేదా అని నిర్వాసితులు ప్రశ్నించారు. ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమి రోడ్డు నిర్మాణంలో పోతే ఆత్మహత్యలే దిక్కవుతాయని, ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఇక్కడ రైతులను నమ్మించేలా మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి, ఢిల్లీలో ఆర్ఆర్ఆర్ నిర్మాణం కోసం కేంద్ర మంత్రులను కలవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రీజినల్ రింగ్‌రోడ్డు పనులు వెంటనే ఆపాలని, తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో వసతిగృహాల నిర్మాణం

మొదటిపేజీ తరువాయి..

రహదారుల పునరుద్ధరణకు నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేసింది. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతో పాటు కాకతీయ వర్సిటీకి రూ.204.85 కోట్లు కేటాయించింది. ఉస్మానియా వసతి భవనాలు, రోడ్లకు రూ.121.90 కోట్లు, గాంధీ ఆసుపత్రికి 79.50 కోట్లు, కాకతీయ వర్సిటీలో సీసీ రోడ్లకు రూ.2.75 కోట్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు గాంధీ ఆసుపత్రిలో జూడాలు సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి హాజరయ్యారు. వైద్యారోగ్యశాఖ మంత్రి, ఉన్నతాధికారులతో మరోసారి సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జూడాలు తమ డిమాండ్లపై అంతర్గత చర్చలు జరుపుతున్నారు. సమ్మెను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జూనియర్ డాక్టర్లు (జూడా) ప్రకటించిన విషయం తెలిసిందే. డీఎంఈ, ఆరోగ్య శాఖ అధికారులతో మంగళవారం అర్ధరాత్రి వరకు వారు చర్చలు జరిపారు. ఈక్రమంలో గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో జూడాల వసతి భవనాల ఏర్పాటుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాకతీయ వర్సిటీలో రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామని తెలిపింది. బుధవారం ఇందుకు సంబంధించి రెండు జీవోలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967